జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

రంగారెడ్డి | మంగళవారం 15 జూలై 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## విభేదాలు.. వివాదాలుగా మారకూడదు

- భారత విదేశాంగశాఖ మంత్రి జై శంకర్ సూచన
- దూరదృష్టితో ఆలోచించి ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉంది
- బాధ్యతాయుతంగా మన రెండు దేశాలు దానిని కొనసాగించాలి

# నేడు న్యూఢిల్లీకి సీఎం చంద్రబాబు



- న్యూఢిల్లీలో తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీ !
- కేంద్ర మంత్రులతో సమావేశం కానున్న చంద్రబాబు నాయుడు
- తర్వాత మాజీ ప్రధాని, భారతరత్న పీవీ నర్సింహారావు జీవితంపై ప్రసంగించనున్న సీఎం చంద్రబాబు నాయుడు

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం న్యూఢిల్లీ బయలుదేరి వెళ్లనున్నారు. మంగళవారం ఉదయం సీఎం చంద్రబాబు నాయుడు గన్నవరం ఎయిర్‌పోర్ట్ నుంచి ప్రత్యేక విమానంలో న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నారు. మంగళవారం మధ్యాహ్నం 12.00 గంటలకు ఆయన న్యూఢిల్లీకి చేరుకుంటారు. ఈ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి అమిత్ షా, ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవి, క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తోపాటు జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి నారా - మిగతా3లో



## విశాఖపట్నం పోర్ట్ వరల్డ్ టాప్ 20


- కేంద్ర షిప్పింగ్ మంత్రి సోనోవాల్
- ఈ రోజు జరిగిన కాంక్లేవ్ మంచి ఫలితాలు ఇస్తుందని భావిస్తున్నాం
- మారిటైమ్.. ట్రేడ్స్ పై ఫలప్రదమైన చర్చ జరిగింది
- భవిష్యత్తులో క్రూయిజ్ రంగం కీలకంగా పనిచేస్తుంది
- విశాఖ పోర్టు ప్రపంచంలో టాప్ 20 లో ఉంది
- విశాఖపట్నం పోర్టు పరిధిలో 320 కోట్ల రూపాయల ప్రాజెక్టులకు ఈరోజు శంకుస్థాపన చేశాం.'

3



## నేరాల రాజధానిగా బిహార్

- నిరుద్యోగ యువత హత్యలు చేస్తూ గూండాలుగా మారుతుంటే.. సీఎం నీతీశ్‌కుమార్ మాత్రం తన కుర్చీని కాపాడుకునేందుకే తాపత్రయపడుతున్నారు
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ



## గోవా గవర్నర్‌గా అశోక్ గజపతి రాజు

- లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవిందర్ గుప్తా
- హర్యానా గవర్నర్‌గా ప్రొఫెసర్ అషిమ్ కుమార్ ఘోష్



## పొగాకు కొనుగోళ్లలో వేగం పెంచండి

- కొనుగోలు కేంద్రాలను పెంచాలని మార్క్ ఫెడ్ అధికారులను ఆదేశించిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- ఒక 1 కేజీ నుంచి 20 క్వింటాల పొగాకు ఉన్న రైతుల వద్ద అర్జెంట్ గా కొనుగోలు చేయండి..పెద్ద రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడతామని సూచన
- వీలైనన్ని గోడౌన్స్ ను పెంచండి...అవసరమైతే ప్రైవేట్ గోడౌన్స్ అద్దెకు తీసుకోండి
- రైతులకు నష్టం వాటిల్లకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని సూచించిన మంత్రి అచ్చెన్న

## భావ ప్రకటనా స్వేచ్ఛ ప్రాముఖ్యతను పౌరులు అర్థం చేసుకోవాలి



- సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- పౌరులు తమ వాక్ స్వేచ్ఛ, భావ ప్రకటనా స్వేచ్ఛ విలువలను అర్థం చేసుకొని స్వీయ నియంత్రణ, సంయమనం పాటించాలి
- 'తాము సెన్సార్‌షిప్ గురించి మాట్లాడటం లేదు.. ప్రజలు తమంతట తామే బాధ్యత వహించాలి
- సుప్రీంకోర్టు, రాష్ట్రం (ప్రభుత్వం) ఇలాంటి విషయాల్లో జోక్యం చేసుకోవాలని ఎవరూ కోరుకోరు

# మా ఓపికను చేతగానితనంగా తీసుకోవద్దు



- చంద్రబాబు పాలనపై సజ్జల రామకృష్ణారెడ్డి తీవ్ర ఆగ్రహం
- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి
- మా ప్రభుత్వం వచ్చాక తప్పుడు కేసులు అన్నింటినీ మళ్ళీ ఓపెన్ చేస్తాం
- వాటిపై న్యాయస్థానాల్లో పోరాటం చేస్తాం
- తప్పుడు కేసుల్లో ప్రమేయం ఉన్న అధికారుల్ని సైతం విచారిస్తామని స్పష్టం

**తాడేపల్లి**

మా ఓపికను మీరు చేతగానితనంగా తీసుకోవద్దని కూటమి ప్రభుత్వానికి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మా ప్రభుత్వం వచ్చాక తప్పుడు కేసులు అన్నింటినీ మళ్ళీ ఓపెన్ చేస్తాం. వాటిపై న్యాయస్థానాల్లో పోరాటం చేస్తాం.. తప్పుడు కేసుల్లో ప్రమేయం ఉన్న అధికారుల్ని సైతం విచారిస్తామని స్పష్టం చేశారు. సోమవారం వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొనసాగిస్తున్న రాక్షస పాలనపై సజ్జల రామకృష్ణారెడ్డి మీడియాతో మాట్లాడారు. - మిగతా3లో

# ఆచి తూచిగా అడుగులు వేసినా!



- పార్టీని విస్తరించకపోవడానికి కారణం ప్రధానమైనది నేతలు పార్టీని ఇబ్బందిపెడతారనే.
- అందుకే ఆయన అన్ని నియోజకవర్గాల్లో ఇబ్బడి ముబ్బడిగా నేతలకు ఇన్ ఛార్జి పదవి ఇచ్చేసి జనసేన పార్టీని బలోపేతం చేయడానికి ప్రయత్నించలేదు.
- గత పదేళ్ల నుంచి ఆయన ఆచితూచి నేతల విషయంలో నిర్ణయం తీసుకుంటున్నారు
- తనకు నమ్మకమైన నేతలను మాత్రమే నియమించారు.
- ఇక ఎమ్మెల్యేల సంగతి అలా ఉంచితే పార్టీ ఇన్ ఛార్జుల విషయంలోనూ చాలా ఆచితూచి వ్యవహరించేవారు

**తిరుపతి**

జనసేన అధినేత పవన్ కల్యాణ్ 2014 లో పార్టీ పెట్టినా పార్టీని విస్తరించకపోవడానికి కారణం ప్రధానమైనది నేతలు పార్టీని ఇబ్బంది పెడతారనే. అందుకే ఆయన అన్ని నియోజకవ ర్గాల్లో ఇబ్బడి ముబ్బడిగా నేతలకు ఇన్ ఛార్జి పదవి ఇచ్చేసి జనసేన పార్టీని బలోపేతం చేయడానికి ప్రయత్నించలేదు. పార్టీ బలపడకపోయినా పరవాలేదు కానీ, నేతల వల్ల పార్టీకి, తనకు వ్యక్తిగతంగా చెడ్డపేరు రాకూడదనే గత పదేళ్ల నుంచి ఆయన ఆచితూచి నేతల విషయంలో నిర్ణయం తీసుకుంటున్నారు. తనకు నమ్మకమైన నేతలను మాత్రమే నియమించారు. అదీ తనకు సంబంధించిన వారు, దగ్గరగా ఉన్న వారు సిఫార్సు చేసిన వారికి మాత్రమే పదవులు కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నారు. పార్టీ పెట్టి పదేళ్లవుతున్నా జనసేన బలోపేతం పై పవన్ కల్యాణ్ దృష్టి పెట్టడం లేదని, కనీసం ఇన్ ఛార్జులను కూడా నియమించడం లేదని, పదవులను అప్పగించడం లేదన్న విమర్శలను ఆయన పెద్దగా పట్టించుకోరు. లైట్ గానే తీసుకుంటారు. పార్టీ పదవి ఇచ్చిన తర్వాత నేతలు తనకు తెలియకుండా ఏదైనాఅవినీతి ఆరోపణ లను ఎదుర్కొన్నా, మరేదైనా కేసులో ఇరుక్కుంటే తన పరువు ప్రజల్లో దెబ్బతింటుం దని, అందుకే తక్కువ స్థానాల్లో పోటీ చేసి అయినా పూర్తి స్థాయి విజయం సాధించి అధికారంలోకి రావాలని ఆయన తొలి నుంచి ఆలోచనలో ఉన్నారు. అందులో భాగంగానే గత ఎన్నికల సమయంలో - మిగతా3లో

## వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఒకటి మిస్సయింది

- ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన కోనసీమ జిల్లా వైసీపీ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి
- గతంలో కార్యకర్తలకు తగినంత గౌరవం లభించలేదని వెల్లడి
- ఆ లోటుపాట్లను చక్కదిద్దుకుంటామని స్పష్టీకరణ
- ప్రతి కార్యకర్తకు వైసీపీ నాయకత్వం బీమా సౌకర్యం కల్పిస్తోందని వివరణ





# నాగబాబుకు నో ఛాన్స్

- అలా చెక్ పెట్టిన పవన్ కళ్యాణ్!
- ఇప్పుడు ఉన్న మంత్రులలో కొంతమందిని తొలగించి కొత్త వారికి అవకాశం ఇస్తారని ప్రచారం
- అయితే భారీ మార్పులు చేపట్టడానికి కొంత సమయం పట్టే అవకాశం
- మరో ఏడాది దాటితేనే మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ జరిపితే మేలన్న నిర్ణయానికి చంద్రబాబు వచ్చినట్లు ప్రచారం

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్**

ఏపీ క్యాబినెట్ విస్తరణ ఎప్పుడు జరుగుతుందా అన్న ఎదురుచూపులు అందరిలో కనిపిస్తున్నాయి. ఇప్పుడు ఉన్న మంత్రులలో కొంతమందిని తొలగించి కొత్త వారికి అవకాశం ఇస్తారని ప్రచారం నడుస్తోంది. అయితే భారీ మార్పులు చేపట్టడానికి - మిగతా2లో

# ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నాం

**తెలుగుదేశం పార్టీతోనే సుపరిపాలన**
**ఊటుకూరులో సుపరిపాలన తొలి అడుగు**
**డోర్ టు డోర్ కార్యక్రమం**
**చమర్తి జగన్ మోహన్ రాజు గారు**





**రాజంపేట ప్రజాజ్యోతి జూలై 14** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీతోనే సుపరిపాలన రాష్ట్రానికి చేకూరుతుందని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు గారు తెలియజేశారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రాజంపేట మండలం ఊటుకూరు గ్రామపంచాయతీ చంగల్ రాయుడు,నామా హరినాథ్,కె.స్ నరసింహ, మలిశెట్టి సుబ్బరాయుడు ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన డోర్ టు డోర్ కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి 13,000 రూపాయలు దీపం పథకం కింద అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు చొప్పున రాష్ట్రంలో కోట్ల బడ్జెట్ కేటాయించిందని, అలాగే ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నామని తెలియజేశారు అదేవిధంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లతో వృద్ధులకు, నెలకు 4000 రూపాయలు, దివ్యాంగులకు 6000 రూపాయలు, కిడ్నీ కాలేయం తల సేమియా వ్యాధిగ్రస్తులకు నెలకు 10,000 రూపాయలు, పూర్తి అంగవైకల్యం కలిగిన వారికి 15 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు త్వరలోనే అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభం కాబోతుందని,అన్నా క్యాంటీన్లో పునరుద్ధరించి కేవలం ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనం అందిస్తున్నామన్నారు.ఒక్క సంవత్సరంలోనే రాష్ట్రానికి పలు బహుళ జాతి కంపెనీలను తీసుకువచ్చి వేల సంఖ్యలో ఉద్యోగ కల్పన చేశారని ఈ సందర్భంగా చమర్తి జగన్ మోహన్ రాజు గారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్,రాజంపేట మండల అధ్యక్షుడు గన్నే సుబ్బనరసయ్య నాయుడు, మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ కుమార్ రాజు,దొంతం శివకుమార్, క్లస్టర్ ఇంచార్జ కొల్లి రెడ్డయ్య గీతాంజలి రమణ, ఊటుకూరు నీటి సంఘం చైర్మన్ హరినాథ్,ఊటుకూరు చెంగల్ రాయుడు,సుబ్రహ్మణ్యం రాజు, మలిశెట్టి సుబ్బరాయుడు, కొండయ్య రాజు,మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ,కె.స్ నరసింహ, కళాధర్,ఉద్దండపు సుధాకర్, కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు,పరశురాం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి(4.1) అడుగు కార్యక్రమంలో భాగంగా దుద్యాల గ్రామంలో డోర్ టు డోర్ తిరిగిన మంత్రి మేనల్లుడు మౌర్య రెడ్డి

**సంవత్సరకాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలు సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించిన మంత్రి మేనల్లుడు**

**సంబేపల్లి ప్రజా జ్యోతి జులై 14** దుద్యాల గ్రామం, వడ్డేపల్లి లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ప్రవేశపెట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా డోర్ టు డోర్ తిరిగిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి మేనల్లుడు మిన్నంరెడ్డి మౌర్యరెడ్డి గారికి గ్రామస్తులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. తర్వాత గ్రామంలో ఇంటింటికి డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వం అందించే పథకాలను, అభివృద్ధి చేసిన పనుల గురించి ప్రజలకు తెలియజేశారుఈ కార్యక్రమంలో సంబేపల్లి మరియు దుద్యాల గ్రామ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు...



## గందరగోళం మధ్య ఈ నెల 17 వాయిదా పడ్డ పోలవరం పురుషోత్తపట్నం ఫెర్రి రేవు పాట..

**పోలవరం ప్రజా జ్యోతి జూలై 14** పోలవరం మండలంలో స్థానిక పాత పోలవరం రేవు నుండి తూర్పుగోదావరి జిల్లా పురుషోత్తపట్నం కి నడిచే ఫెర్రి రేవు పాట మరొక్కసారి వాయిదా పడింది. మండలంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన పోలవరం నుండి పురుషోత్తపట్నం కి గోదావరి అవతలికి నడిచే ఫెర్రీ రేవు పాట పాటదారులు, వారి మద్దతుదారుల అరుపులు కేకల మధ్య గందరగోళంలో ఈనెల 17 తారీకు కి వాయిదా పడింది. మండల పరిషత్ కార్యాలయంలో మధ్యాహ్నం మూడు గంటలకు మొదలైన ఫెర్రి పాటలో నలుగురు పాటదారులు హాజరుకాగ, వారిలో ఒకరికి బోట్ లైసెన్సు లేవన్న కారణంతో ముగ్గురికే ఫెర్రి పాట నిర్వహిస్తామని అధికారులు తెలిపారు తెలిపారు. ఫెర్రీ పాట పాడే ఆ ముగ్గురు పాటదారులలో ఒకరికి లాంచి అందుబాటులో లేదని కొందరు అభ్యంతరం తెలుపగా, ఆ పాటదారుడు ఫెర్రి పాట పాడిన తర్వాత సమయానికి లాంచీ అందుబాటులో తెస్తానని తెలిపాడు. ఈ విషయమై ఫెర్రి పాటకు వచ్చిన పాటదారులు, వారి మద్దతుదారులు అధికారులతో, కమిటీ సభ్యులతో వాదనకు దిగారు. ఈ గందరగోళం మధ్యన ఎవరు ఏం మాట్లాడుతున్నారో అర్థం కాక గందరగోళం పరిస్థితి ఏర్పడింది. ఎట్టకేలకు పాటదారులలో ఒకరికి బోటు లైసెన్స్ ఎక్స్పైరీడ్ అయిందని ఫెర్రిపాటను ఈ నెల 17వ తారీకు కు వాయిదా వేస్తున్నట్లు పోలవరం ఎంపీడీవో తెలిపారు. ఇప్పటికే పలు దఫాలుగా వాయిదా పడుతున్న ఫెర్రీ రేవు పాట వచ్చే నాటికైనా సరిగ్గా జరుగుతుందా లేదా అని పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పోలవరం ఎంపీపీ సుంకర. వెంకటరెడ్డి, సీతానగరం ఎంపీపీ గుర్రాల.జోత్స్న, సీతానగరం జడ్పిటిసి సభ్యురాలు చెల్లమళ్ళ. వెంకటలక్ష్మి, పురుషోత్తపట్నం సర్పంచ్ సరిపల్లి. అనురాధ, పోలవరం ఈవోపీఆర్డి యు. రాజారావు, పోలవరం ఇన్చార్జ్ సెక్రెటరీ తాతి. విజయ కుమారి, పురుషోత్తపట్నం పంచాయతీ కార్యదర్శి మథర్ బిబి, పాటదారులు, వారి మద్దతుదారులు పాల్గొన్నారు.



## కడప -రాయచోటి - మదనపల్లె- బెంగుళూరు బ్రాడ్ గేజ్ రైల్వే లైన్ పూర్తి చేయాలి

**సిఎం చంద్రబాబు నాయుడుకి యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి బహిరంగ లేఖ**

**అన్నమయ్య జిల్లా ప్రజా జ్యోతి జూలై 14** కడప -రాయచోటి- మదనపల్లె- బెంగుళూరు నూతన బ్రాడ్ గేజ్ రైల్వే లైన్ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి బహిరంగ లేఖ వ్రాశారు. బెంగళూరు రైలు మార్గంపై సిఎం చంద్రబాబు నాయుడుకు రాసిన లేఖను సోమవారం రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి ఈ మైయిల్ ద్వారా పంపారు. రాయలసీమ ప్రాంత రైతులు, వినియోగదారులు, అన్ని వర్గాల ప్రజల సమగ్రాభివృద్ధి కోసం 2008-09 రైల్వే బడ్జెట్ లో కడప-రాయచోటి- మదనపల్లె- బెంగుళూరు నూతన బ్రాడ్ గేజ్ రైలుమార్గం మంజూరైందని లేఖలో తెలిపారు. రైలు మార్గం పొడవు 255.40 కిలోమీటర్లు అని, ఇందులో 205 కిలో మీటర్లు ఆంధ్రప్రదేశ్ లో, 50 కిలో మీటర్లు కర్నాటక రాష్ట్రంలోకి ఉందన్నారు. నిధులలో 50 శాతం కేంద్ర ప్రభుత్వం, 50 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరించే షరతులతో మంజూరైందని తెలిపారు. 2008- 09 అంచనాల మేరకు ప్రాజెక్టు వ్యయం రూ 3038 కోట్లుతో 2010 సెప్టెంబర్ మాసంలో అప్పటి రైల్వే మంత్రి మునియప్ప శంకుస్థాపన చేశారని చెప్పారు. నాలుగు దశల్లో ప్రాజెక్టు పని పూర్తి చేయాలని నిబంధనలు ఉన్నట్లు చెప్పారు. మొదటి దశలో కడప నుండి పెండ్లిమర్రి వరకు, రెండవ దశలో పెండ్లిమర్రి నుండి లక్కి రెడ్డిపల్లె-రాయచోటి- వాల్మీకిపురం- వాయల్పాడు - మదనపల్లె వరకు, మూడవ దశలో మదనపల్లె నుండి ఆంధ్రప్రదేశ్ సరిహద్దు అయిన ముల్బాగల్ వరకు, నాల్గవ దశలో కర్ణాటకలోని ముల్బాగల్ నుండి కోలార్ వరకు నిర్మాణం పూర్తి అయ్యే విధంగా రూపకల్పన జరిగిందని తెలిపారు. ఇందులో మొదటి దశ కడప నుండి పెండ్లిమర్రి వరకు 21.80 కిలో మీటర్ల పని పూర్తి అయ్యిందని లేఖలో సిఎం దృష్టికి తెచ్చారు. రూ. 351కోట్లు ఖర్చు మాత్రమే చేసినట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ వాటాగా గత కాంగ్రెస్, తెలుగు దేశం ప్రభుత్వాలు రూ 132.39 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. రాష్ట్రంలో 2019లో వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వ వాటాగా చెల్లించాల్సిన నిధులు చెల్లించని కారణంగా రైల్వే శాఖ పనులు నిలిపి వేసినట్లు తెలిపారు. పుండు మీద కారం చల్లినట్లు ఈ రైల్వే లైన్ వద్దని దానికి బదులుగా ముద్దనూరు - పులివెందుల- ముదిగుబ్బ నూతన రైల్వే లైన్ మంజూరు చేయమని వైసీపీ ప్రభుత్వం 2021 జూలై 17వ తేదిన లేఖ రాయడం జరిగిందని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం ప్రగతి నిరోధక చర్య చేపట్టిందని చెప్పారు. వైసిపి కొత్త ప్రాజెక్టును మంజూరు చేయమని కోరాలని ,కాని మంజూరై రూ 351కోట్లు ఖర్చు చేసి 21.80 కిలోమీటర్లు పూర్తి చేసిన ప్రాజెక్టును వద్దని లేఖా వ్రాయడం చారిత్రిక తప్పిదమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ వాటాగా చెల్లించాల్సిన మ్యాచింగ్ గ్రాంట్ నిధులు వెంటనే చెల్లించి రైల్వే శాఖ పనులు పునః ప్రారంభించేటట్లు కృషి చేయాలని కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రముఖంగా ప్రతి పక్ష పాత్ర పోషిస్తూ ఉన్న వైఎస్సార్ సీపీ పార్టీ ఇప్పటికైనా తమ వైఖరి మార్చుకొని పార్లమెంటు సమావేశాల్లో ఈ రైల్వే లైన్లు నిర్మాణం కోసం ,నిధులు మంజూరు కోసం, కృషి చేయాలని,మరి ముఖ్యంగా కడప, రాజంపేట పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి,పి.వి.మిథున్ రెడ్డిలు పార్లమెంటు సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి ఒత్తిడి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.కడప జిల్లా ఎర్రగుంట్ల ప్రాంతానికి చెందిన, అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గ నుంచి బిజెపి తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న సి.యం.రమేష్, అలాగే గతంలో రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ నుంచి బిజెపి తరపున పోటీ చేసిన, ఇప్పటికే రాజమండ్రి పార్లమెంటు నియోజకవర్గ నుంచి బిజెపి తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న దగ్గుపాటి పురంధేశ్వరి గారు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు కోసం కృషి చేయాలని ఆయన కోరారు. అలాగే రాజంపేట ప్రాంతానికి చెందిన వ్యక్తి, రాజ్యసభ నందు వైయస్సార్ సిపి తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న మేడా రఘునాథరెడ్డి గారు ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలోని ప్రజాప్రతినిధులతో కలిసి కూటమి ప్రభుత్వం రైల్వే లైన్ పనులు పూర్తి చేయడానికి నిధులు మంజూరు కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా తేదేపా,జనసేన పార్టీలకు చెందిన రాయలసీమ ప్రాంతంలోని ప్రజా ప్రతినిధులు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైల్వే లైన్ పనులు పూర్తి చేయడానికి నిధులు మంజూరుకు కృషి చేయాలని ఆయన కోరారు. రాయలసీమ ప్రాంతంలోని ప్రజా రవాణా సౌకర్యం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## హైదరాబాద్ వాసిని అరెస్ట్ చేసిన ఏపీ పోలీసులు



**అన్నమయ్య జిల్లా ప్రజాజ్యోతి జూలై 14** రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పై ఫేస్ బుక్ లో వీడియోలకు అభ్యంతకరమైన కామెంట్ పెట్టిన హైదరాబాద్ కు చెందిన ఎరమాల అన్వేష్ రెడ్డిని అరెస్ట్ చేసినట్లు అన్నమయ్య జిల్లా రాయచోటి అర్బన్ సీఐ వెంకటచలపతి వెల్లడించారు. ఈ నెల 12న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వీడియో పై అభ్యంతకరమైన కామెంట్ పోస్ట్ చేసినట్లు అయన పిఎ రామచంద్ర ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. ఇతనితో పాటు ఎవ్వరైనా ఉన్నారా అనే కోణంలో కూడా విచారణ జరుపుతున్నామని వారు పేర్కొన్నారు. వ్యక్తులు, రాజకీయ నాయకులు,వారి కుటుంబాలను టార్గెట్ చేసి అసభ్యకరమైన ఎటువంటి మాధ్యమాలలో పోస్ట్ చేసిన వారి చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు . అరెస్ట్ చేసిన అన్వేష్ రెడ్డి పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించి నట్లు అర్బన్ సీఐ వెంకటా చలపతి తెలియజేశారు..

## ఫాస్ట్ న్యూస్ చైర్మన్ పెద్దపల్లి శేఖర్ గారి ఆధ్వర్యంలో మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన కాయిన్ అర్త్ గ్రూప్ సింగవరపు సునీల్ కుమార్ సింగ్ మరియు శ్రీకాంత్ రెడ్డి




**అన్నమయ్య జిల్లా ప్రజా జ్యోతి జూలై 14** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారిని హైదరాబాదులోని ఆయన నివాసంలో ఫాస్ట్ న్యూస్ చైర్మన్ పెద్దపల్లి శేఖర్ గారి ఆధ్వర్యంలో కాయిన్ అర్త్ గ్రూప్ ఆఫ్ సింగవరపు సునీల్ కుమార్ సింగ్, శ్రీకాంత్ రెడ్డి, కాయిన్ అర్త్ గ్రూప్ సురేష్ కుమార్ మంత్రి గారిని మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువతో సత్కరించారు. అనంతరం రాష్ట్రంలోని పలు అంశాలపై మంత్రిగారితో చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో హార్సీ లైఫ్ వాటర్ సుబ్బు, పాల్గొన్నారు.

## అన్నమయ్య జిల్లా తాళ్లపాక చెరువులో పూడిక తీస్తుండగా ముళ్లపొదల్లో నుంచి బయటపడిన పురాతన శివలింగం



**రాజంపేట ప్రజా జ్యోతి జూలై 14** చెరువులోని శివలింగం వద్దకు చేరుకున్న గ్రామంలోని మహిళలు, అర్చకులు శివలింగానికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేసిన గ్రామస్తులు ఈ లింగానికి దాదాపు వందల సంవత్సరాల చరిత్రఅయితే ఎవరూ పట్టించుకోక పోవడంతో ధూపదీప నైవేద్యాలకు దూరంగత వారం క్రితం తాళ్లపాక గ్రామ ప్రజలు బీజేపీ నాయకులతో కలిసి పూడికి తీతపై టీటీడీ ఈవో కు వినతి పత్రం అందులో భాగంగా చెరువులో కంపచెట్లను తీస్తుండగా కంపచెట్ల మధ్యలో బయటపడిన శివలింగంఈ లింగం వద్ద టీటీడీ అధికారులు ఈ లింగం యొక్క విశిష్టతను గుర్తించి ఆలయాన్ని నిర్మించాలని కోరుచున్న గ్రామస్తులు.

## జిల్లాఇంచార్జ్ మంత్రికి స్వాగతం పలికిన

**రాజంపేటపార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు పిసురేంద్రయాదవ్**



**తంబళ్లపల్లి ప్రజా జ్యోతి జూలై 14** తంబళ్లపల్లి నియోజకవర్గం పర్యటనకు సోమవారం విచ్చేసిన అన్నమయ్య జిల్లా ఇన్చార్జ్ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి టిడిపి రాజంపేట పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు పి.సురేంద్ర యాదవ్ పుష్పగుచ్ఛం అందజేసి,శాలువాతో సత్కరించి ఘనస్వాగతం పలికారు.ఇందులో భాగంగా జిల్లా ఇంచార్జ్ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డితోపాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా పి.సురేంద్ర యాదవ్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా అభివృద్ధికి ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారన్నారు.అదేవిధంగా తంబళ్లపల్లి నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలు కల్పనకు కోట్లాది రూపాయలు మంజూరు చేస్తున్నారని కొనియాడారు.ఆయన నేతృత్వంలో తంబళ్లపల్లె నియోజకవర్గం మరింత గణనీయమైన అభివృద్ధి సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.అదేవిధంగా మంత్రి తనను ఎంతో ఆప్యాయంగా పలకరించారని కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మదనపల్లెలో 17న ఎక్సైజ్ వాహనాలకు వేలం



**మదనపల్లె ప్రజా జ్యోతి జూలై 14** మదనపల్లె ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో సీజ్ చేసిన వాహనాలకు17న వేలంవేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ భీమలింగ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో సుమారు 200 వాహనాలను సీజ్ చేశామన్నారు. ఇందులో తొలి విడతగా 60వాహనాలను వేలం వేయుటకు కడప ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ అనుమతి ఇచ్చారని తెలిపారు. ఈనెల17 ఉదయం10 గంటలకు మదనపల్లె ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో వేలం వేయడం జరుగు తుందన్నారు.1000 దరావత్ చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు.

# క్షతగాత్రులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుంది





**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి**
**బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయాన్ని**
**జిల్లా యంత్రాంగం అందిస్తుంది**
**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

**రాజంపేట ప్రజా జ్యోతి జూలై 14** పుల్లంపేట మండలం రెడ్డిపల్లి చెరువు పై లారీ బోల్తా ఘటనలో క్షతగాత్రులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, అన్నమయ్య జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. పుల్లంపేట మండలం రెడ్డిపల్లి చెరువు పై లారీ బోల్తా ఘటనలో క్షతగాత్రులైన వారిని అన్నమయ్య జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి మరియు అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి లు సోమవారం ఉదయం రాజంపేట ప్రభుత్వాస్పత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు మరియు జిల్లా కలెక్టర్ లు గాయపడ్డ వారి ఆరోగ్య పరిస్థితిని ఆరా తీసి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు మెరుగైన వైద్య సదుపాయం అందించాలని ఆసుపత్రి సూపరిండెంట్ కు ఆదేశాలు జారీ చేశారు. క్షతగాత్రులను పరామర్శించిన అనంతరం, మీడియాతో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఈ దుర్ఘటనపై ముఖ్యమంత్రితో మాట్లాడానని, ఆయన సూచనల మేరకు బాధితులను పరామర్శించడం జరిగిందన్నారు. నిన్న రాత్రి లారీ బోల్తా పడి ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకోవడం చాలా బాధాకరమని పేర్కొన్నారు. బాధితులు అందరూ రోజూవారీ కూలీ పనుల చేసుకునే వారిని విధి లేని పరిస్థితిల్లో ఆ లారీపై ప్రయాణించడం వల్ల జరిగిన ఈ దుర్ఘటన దురదృష్టకరమన్నారు. ఈ ప్రమాదంలో 5 గురు మహిళలు, 4 గురు మగవారు చనిపోయారని, మరో 5 మందికి గాయాలయ్యాయి అన్నారు. ఇక్కడ స్థానికంగా 4 గురు అడ్మిట్ కాగా, 4 గురిని కడప రిమ్స్ కు రిఫర్ చేయడం, ఒకరిని కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలించామన్నారు. ఇటువంటి ప్రమాదకర ప్రయాణాలు మంచిది కాదని, ప్రభుత్వాలు చెబుతున్నా.. వారి బతుకు తెరువు కోసం.. ప్రయాణం చేశారన్నారు. చనిపోయిన వాళ్లంతా దాదాపుగా ఒకే కుటుంబానికి చెందిన దగ్గర బంధువులునే విషయం.. మనస్సును మరింత కలచి వేసిందన్నారు. భవిష్యత్తులో ఇటువంటి దురదృష్టకర సంఘటనలు చోటు చేసుకోకూడదనే కోరుకుంటున్నామన్నారు. ఈ కుటుంబాలను ఏ విధంగా ఆదుకోవాలనే విషయం ప్రభుత్వానికి నివేదిక ఇచ్చి, నిర్ణయం తీసుకుంటామని, ఈ ప్రమాద ఘటనపై ఇప్పటికే నివేదికలు అధికారుల నుంచి తీసుకోవడం, ప్రభుత్వానికి పంపడం జరిగిందన్నారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందన్నారు. ముఖ్యమంత్రి, ప్రభుత్వం తరపున ఆయా కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామన్నారు. అక్కడ వర్షం పడటం.. అదే సమయంలో ముందున్న వాహనాన్ని లారీ ఓవర్ టేక్ చేసే క్రమంలో, పక్కకు జారీ ప్రమాదం చోటు చేసుకున్నట్లు ప్రాథమిక నివేదిక అందిందని పేర్కొన్నారు. ప్రమాద స్థలంలో సూచికలు, సైన్ బోర్డులు వంటివి ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంటే, ఆర్ శాఖ తరపున ఆయా చర్యలు ఖచ్చితంగా చేపడుతామన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతంలో ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఆర్ అండ్ బి శాఖ వారికి తగిన ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆదివారం రాత్రి మామిడికాయల లోడుతో పాటు 21 మంది కూలీలు ప్రయాణిస్తున్న లారీ దురదృష్టవశాత్తు బోల్తా పడిందని ఈ ఘటనలో 9 మంది మరణించారని పేర్కొన్నారు. ఈ సంఘటన చాలా దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ ఘటనలో చనిపోయిన వారి కుటుంబాలకు మరియు చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందన్నారు. ఈ మేరకు సంబంధిత శాఖలవారికి ఆదేశాలు జారీ చేశామన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా రవాణా, రహదారులు మరియు భవనాల శాఖ అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశామన్నారు.

# అన్నమయ్య జిల్లా పుల్లంపేట పరిధిలోని రెడ్డిపల్లె చెరువు గట్టు మీద నుండి మామిడికాయల లారీ బోల్తా పడిన ప్రమాద ఘటనా స్థలాన్ని పరిశీలించిన

**జిల్లా ఎస్.పి శ్రీ వి.విద్యాసాగర్ నాయుడు ఐ.పి.ఎస్ గారు**
**ప్రమాద కారణాలపై ఆరా..నిశితంగా పరిశీలన**
**తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన జిల్లా ఎస్పీ గారు**





**పుల్లంపేట ప్రజా జ్యోతి జూలై 14** అన్నమయ్య జిల్లా పుల్లంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని రెడ్డిపల్లె చెరువు గట్టు మీద నుండి ఆదివారం రాత్రి మామిడికాయల లారీ బోల్తా పడిన ప్రమాద ఘటనా స్థలాన్ని జిల్లా ఎస్.పి శ్రీ వి.విద్యాసాగర్ నాయుడు ఐ.పి.ఎస్ గారు పరిశీలించారు. ఈ ప్రమాదంలో లారీ పై నున్న 21 మందిలో 9 మంది కూలీలు మృతిచెందారు. 12 మందికి గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును మరియు అందుకు కారణాలను నిశితంగా పరిశీలించారు. ప్రమాద ఘటనపై జిల్లా ఎస్.పి గారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అధిక లోడు, లారీ పైన కూలీలను ఎక్కించుకోవడం, ఓవర్ స్పీడ్ తో వెళ్లడం వల్ల ప్రమాదం జరిగిందని పోలీసు అధికారులు జిల్లా ఎస్.పి గారికి వివరించారు. జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ మామిడికాయల లారీ బోల్తా పడి 9 మంది కూలీలు మరణించిన దురదృష్టకర సంఘటన పట్ల నేను తీవ్ర దిగ్భ్రాంతిని, బాధను వ్యక్తం చేస్తున్నాను. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నాను.సంఘటన స్థలాన్ని నిశితంగా పరిశీలించాము. ఈ ప్రమాదానికి గల కారణాలను సమగ్రంగా దర్యాప్తు చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాము. ప్రజలందరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, వాహనదారులు అతివేగం, నిర్లక్ష్యం లేకుండా జాగ్రత్తగా నడపాలని విజ్ఞప్తి చేస్తున్నాను. కూలీలను తరలిస్తున్న సమయంలో, యజమానులు గానీ, సంబంధిత వ్యక్తులు గానీ, లోడు ఉన్న వాహనాల మీద కూర్చోబెట్టరాదని, పలు జాగ్రత్తలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. అధికలోడుతో వెళుతున్న వాహనాలపై, కూలీలను వాహనాల మీద తరలిస్తున్న వారిపై, అధిక వేగంతో వెళుతున్న వాహన డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవడం మనందరి బాధ్యత. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానన్నారు. జిల్లా ఎస్.పి గారి వెంట, జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ.యం.వెంకటాద్రి గారు, రాజంపేట ఏఎస్పీ శ్రీ .మనోజ్ రామనాథ్ హెగ్డే ఐపీఎస్ గారు, రాజంపేట పట్టణ సీఐ రాజా, రైల్వే కోడూరు రూరల్ సీఐ వెంకటేశ్వర్లు, మన్నూరు సీఐ కులాయప్ప, పుల్లంపేట ఎస్ఐ శివకుమార్, ఓబులవారిపల్లి ఎస్ఐ మహేష్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రివర్యుల ఆలోచన నుండి పుట్టిన పి-4 కార్యక్రమం దీర్ఘకాలిక ఫలితాలు ఇవ్వబోతోంది

**ప్రజా ప్రతినిధులు సచివాలయం సిబ్బంది మరియు**
**ప్రజలకు పూర్తి అవగాహనతో పి-4 కార్యక్రమం**
**విజయవంతం అవుతుంది**
**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**
**ముఖ్యమంత్రివర్యులు స్వర్ణాంధ్ర 2047**
**కార్యక్రమంలో ప్రపంచంలో మరెక్కడా లేని**
**విధంగా పి-4 కార్యక్రమం**
**పీలేరు నియోజకవర్గం అభివృద్ధి కోసం**
**మార్గదర్శకులు ముందుకు రావాలి**
**పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి**



**పీలేరు ప్రజా జ్యోతి జూలై 14** రాష్ట్ర ముఖ్యమంత్రివర్యుల ఆలోచన నుండి పుట్టిన పి-4 కార్యక్రమం దీర్ఘకాలిక ఫలితాలు ఇవ్వబోతోందని, ప్రజా ప్రతినిధులు, సచివాలయం సిబ్బంది మరియు ప్రజలకు పూర్తి అవగాహనతో పి-4 కార్యక్రమం విజయవంతం అవుతుందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు సోమవారం మధ్యాహ్నం పీలేరు నియోజకవర్గం కలికిరి లో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి విజన్ స్వర్ణాంధ్ర - 2047 కార్యక్రమంలో భాగమైన పేదరికం లేని సమాజం - పి-4 కార్యక్రమం పై పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి మరియు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ల ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది మరియు ప్రజలకు నియోజకవర్గస్థాయి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గంలోని కలికిరి మండలంలో ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి గారి ఆధ్వర్యంలో పి 4 కార్యక్రమం పై నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమంలో పాల్గొనడం పట్ల చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం పై ఉద్యోగులకు అవగాహన కల్పించడం సరిపోదని ప్రజా ప్రతినిధులకు మరియు ప్రజలకు దీనిపై పూర్తి అవగాహన కలిగి ఉన్నందుకే ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజా ప్రతినిధులు మరియు ప్రజల సమన్వయంతో ప్రజల యొక్క అవసరాలను గుర్తించి తగిన మార్గదర్శలతో మ్యాప్ చేయవచ్చన్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి ఆలోచన నుండి పుట్టిన పి-4 కార్యక్రమంలో సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్న 10 శాతం మంది అట్టడుగునున్న 20 శాతం మందిని దత్తత తీసుకొని వారి అభ్యున్నతికి పాటుపడనున్నారు. అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా 66,024 బంగారు కుటుంబాలను గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా గుర్తించామన్నారు. 2029 కల్లా పేదరికం లేని స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించడమే లక్ష్యంగా అధికారులు మరియు సిబ్బంది పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్గదర్శకులను బంగారు కుటుంబాలతో లింక్ చేసి బంగారు కుటుంబాలకు మార్గదర్శి చేయూత ఇచ్చి వారి అభ్యున్నతికి పాటుపడేలా చేయాలన్నారు. ఆర్థిక సహాయం చేయలేని వారు మాట సాయం లేదా చదువు చెప్పించడం లేదా అవకాశాలను చూపించడం ద్వారా బంగారు కుటుంబాలకు చేయూతనివ్వచ్చని ఈ దిశగా మార్గదర్శకులను ఎంపిక చేయాలని అధికారులను మరియు సిబ్బందిని ఆదేశించారుఈ సందర్భంగా పీలేరు ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గం అభివృద్ధి కోసం మార్గదర్శకులు ముందుకు రావాలన్నారు. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి గారు వివరించినట్లుగా ప్రజా ప్రతినిధులు సచివాలయ ఉద్యోగులు మరియు బంగారు కుటుంబాల సమన్వయంతో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి ఆశయం నెరవేరుతుందన్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి విజన్ స్వర్ణాంధ్ర - 2047 లో భాగంగా పి-4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్) కార్యక్రమంలో బంగారు కుటుంబాలను మార్గదర్శలతో లింక్ చేయడం ద్వారా పేదరికం లేని సమాజం నిర్మించబడుతుందన్నారు. ఈ కార్యక్రమం ప్రపంచంలోనే వినూత్నమైనదని దీర్ఘకాలంలో దీని ఫలితాలు ఎన్నో చూడబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్న ఎన్నారైలు కాంట్రాక్టర్లు పారిశ్రామికవేత్తలు తదితరులను మార్గదర్శకులుగా తీసుకుని అట్టడుగున ఉన్న 20 శాతం మంది బంగారు కుటుంబాలతో లింక్ చేయబోతున్నామని పేర్కొన్నారు. బంగారు కుటుంబాలకు అవసరానికి తగినట్లుగా మార్గదర్శలను ఎంపిక చేసుకొని లింక్ చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో పీలేరు నియోజకవర్గం ప్రత్యేక అధికారి మరియు పిడిఆర్డిఏ సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు మరియు సిబ్బంది, పీలేరు నియోజకవర్గ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## చీరాల చీరలకు జాతీయ గౌరవం

**ఢిల్లీలో ఓ,డి,ఓ,పి అవార్డు అందుకున్న బాపట్ల కలెక్టర్**
**అవార్డుతో న్యూఢిల్లీలో మెరిసిన కుప్పడం సిల్క్**
**జాతీయ స్థాయిలో ప్రచారం ద్వారా కొత్త మార్కెట్లు**
**రాష్ట్రానికి చేనేత రంగంలో పెట్టుబడులకు దారితీసే అవకాశం**
**యువతకు ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాలు**
**ఓడి,ఓపి, పథకం ద్వారా మరిన్ని చేనేత వృత్తుల ప్రోత్సాహం**



**బాపట్ల జులై 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా చీరాల కుప్పడం సిల్క్ చీరలు ఒక జిల్లా - ఒక ఉత్పత్తి (ఓడి ఓపి) అవార్డులో జాతీయస్థాయిలో మొదటి స్థానం దక్కించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచాయి. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ నిర్వహించిన ఈ అవార్డుల కార్యక్రమం న్యూఢిల్లీలోని భారత్ మండపంలో వైభవంగా జరిగింది.జిల్లా తరపున ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని బాపట్ల కలెక్టర్ జె. వెంకట మురళి స్వీకరించారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్, రాష్ట్ర జౌళిశాఖ మంత్రి సవిత ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓ,డి,ఓ,పి అవార్డు ద్వారా చీరాల చేనేత కళకు బ్రాండ్ విలువ లభించింది. స్థానిక కళాకారుల సమిష్టి కృషికి ఇది ప్రతిఫలంగా భావించాలి,అని కలెక్టర్ వెంకట మురళి తెలిపారు .ఇది మన జిల్లాకు గౌరవమే కాదు, రాష్ట్రానికి చేనేతలో కొత్త దిక్సూచి, అని చెప్పారు,కళలో చీరాల కుప్పడం చీరలు దేశం దృష్టిని మన జిల్లా ప్రత్యేకంగా నిలబెట్టిందని కలెక్టర్ పేర్కొన్నారు.చేతితో నేయబడే నాణ్యమైన నూలుపని,సంప్రదాయానికి లోనవకుండా ఆధునిక డిజైన్లు,ఆకర్షణీయ రంగుల మేళవింపు సౌకర్యవంతమైన ధరకే అందుబాటులో ఉండటం,ఇవి చీరాలను జాతీయ స్థాయిలో ప్రత్యేకంగా నిలబెట్టిన అంశాలని కలెక్టర్ తెలియజేశారు చీరాల ప్రాంతంలోని చేనేత కళాకారులు స్పందిస్తూ,ఇది మా జీవితంలో గొప్ప రోజు. నేడు మా చేతిలోంచి పుట్టిన కళ ప్రపంచం దృష్టిని ఆకర్షించింది.ఈ గుర్తింపుతో మా చీరలకు మరింత మార్కెట్ లభిస్తుందనే నమ్మకం కలిగింది.చీరాల చీరల వైభవం ఇప్పుడు దేశ గౌరవం,ఈ అవార్డు కేవలం ఘనత కాదు,ఇది ఆంధ్రప్రదేశ్ చేనేత రంగానికి కొత్త దిక్కు. ఒక జిల్లా ఒక ఉత్పత్తి ఢిల్లీ వేదికగా చీరాల సిల్క్ చీరలు నేడు దేశాన్ని పలకరించాయి.ఇది మాకు జీవితంలో మర్చిపోలేని గౌరవం అని నేత కార్మికులు సంతోషం వ్యక్తం చేశారుద

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన లక్కీరెడ్డి పల్లి జనసేన ఇంచార్జ్ నిమ్మన పల్లి పవన్ కుమార్



**లక్కిరెడ్డిపల్లి ప్రజా జ్యోతి జూలై 14** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని హైదరాబాదులోని ఆయన నివాసంలోమంత్రి ని మర్యాదపూర్వకంగా కలిసినా లక్కీరెడ్డి పల్లి జనసేన ఇంచార్జ్ నిమ్మనపల్లి పవన్ కుమార్ దుశ్యాలువతో సత్కరించారు. అనంతరం లక్కీరెడ్డిపల్లి లో జరుగుతున్న పలు అంశాలపై మంత్రి తో చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫాస్ట్ న్యూస్ చైర్మన్ పెద్దపల్లి శేఖర్, హార్లీ లైఫ్ వాటర్ ఎండి సుబ్బు, పాల్గొన్నారు.

## సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో

**మండల క్లస్టర్ ఇంచార్జ్ యనుమల మదన్ మోహన్**
**అడు అడుగున ఆత్మీయ స్వాగతాలు పలికిన లక్కిరెడ్డిపల్లి మండల ప్రజలు**



**లక్కిరెడ్డిపల్లి ప్రజా జ్యోతి జులై 14** మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సుపరిపాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర రవాణా,యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వారి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి సూచనల మేరకు అనంతపురం గ్రామం ఈడిగపల్లి,హరిజనవాడలలో లో తెలుగు తమ్ముళ్లు కలిసికట్టుగా సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను ఇచ్చి ప్రభుత్వం చేపెట్టిన సంక్షేమ పథకాలు తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్, అన్నదాత సుఖీభవ మరియు వృద్యాప, వికలాంగుల,వితంతువుల పించిన్ పెంచడం మరియు అభివృద్ధి కార్యక్రమాలను డోర్ టు డోర్ వెళ్లి ఏడాది కాలంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ రాబోయే రోజుల్లో చేయబవు అభివృద్ధి సంక్షేమ పథకాలు తెలుపుతూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలు అభిప్రాయాలను మరియు సమస్యలను తెలుసుకొని వారు అందించిన విలువైన అభిప్రాయాలను మై టిడిపి నమూనాలో నమోదు చేయడం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యనుమల మదన్ మోహన్ తో పాటు గురు స్వామి సోడి వెంకటేశ్వర్లు,సహదేవ, కావలి ఆంజనేయులు,రవిశంకర్ రాయల్, హేమంత్,అంగడి రమణ, శంకర్, రెడ్డి శేఖర్, మనోహర్, ఓబులేసు, గంపల ఆంజనేయలు, మోహన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అత్యవసర పరిస్థితుల్లో హీబ బ్లడ్ డోనర్స్ ఆర్గనైజేషన్ మరియు అమానత్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో రక్తదానాలు




**అన్నమయ్య జిల్లా ప్రజా జ్యోతి జూలై 14** అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం గాలివీడు మండలానికి చెందిన సోములమ్మ మరియు రాయచోటికి చెందిన వివిధ పేషంట్లకు రక్తము అత్యవసరం అవ్వగా శ్రీ దీప బ్లడ్ బ్యాంక్ నందు రక్త దానాలు చేయించిన హీబ బ్లడ్ డోనర్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు మయాన మహమ్మద్ అలీ పఠాన్ గారు అత్యవసర సమయంలో స్పందించి రక్త దానము చేసిన సాయి, హరీష్, గురు గారికి ఆర్గనైజేషన్ తరపున పేషెంట్ వారి తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో అమానత్ సేవా సొసైటీ వ్యవస్థాపకులు షేక్ అతావుల్లా గారు, సాయి గారు, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది ఆర్గనైజేషన్ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ డిమాండ్లు పరిష్కరించాలి లేకుంటే సమ్మె ఉధృతం

**బాపట్ల జూలై 14 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి** మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించకుంటే రాష్ట్రవ్యాప్తంగా సమ్మెను మరింత ఉధృతం చేస్తామని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఉమామహేశ్వరరావు హెచ్చరించారు.బాపట్ల మున్సిపల్ కార్యాలయం వద్ద కొనసాగుతున్న సమ్మె శిబిరంలో కార్మికుల వంటావార్పు కార్యక్రమంలో పాల్గొన్న ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, గతంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయకుండా మొండికేస్తోందన్నారు. జీతాల పెంపు, ఎక్స్ గ్రేషియా, దహన వ్యయాలు పెంపు తదితర అంశాలపై ప్రభుత్వ స్పందన లేదన్నారు.జూలై 16 నుండి పారిశుధ్య కార్మికులు కూడా సమ్మెలోకి దిగనున్నారని తెలిపారు. ప్రభుత్వం హామీలను నిలబెట్టుకోకపోతే పోరాటాన్ని రాష్ట్రవ్యాప్తంగా ముమ్మరం చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్. మజుందార్, కె. శరత్, భాస్కరరావు, నాగేశ్వరరావు, మున్సిపల్ కార్మిక నాయకులు మురళి, నాని, రత్నం, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



# భువన గాయత్రీ మహా జ్ఞాన యజ్ఞా నిర్వహణకు చేయూత అందించిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత స్వయం ప్రభ

**( ప్రజా జ్యోతి రిపోర్టర్) జులై 14** కర్నూల్ నగరంలో ఈనెల 25వ తేదీ నుంచి ప్రారంభమై27 తేదీవరకు జరగనున్న భువన గాయత్రి 108 కుండలాల మహా జ్ఞాన యజ్ఞానికి తన వంతు చేయూతగా దాదాపుగా పదివేల రూపాయలను రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత స్వయంప్రభ కార్యనిర్వాహకులు భువన గాయత్రి మాత ఉపాసకులు నర్సప్ప మరియూ గాయత్రి ఫౌండేషన్ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డికి అందించారు. ఈ సందర్భంగా భువన గాయత్రి ఫౌండేషన్ అధ్యక్షులు జూలకంటి రఘునాథరెడ్డి మాట్లాడుతూ సనాతన ధార్మిక కార్యక్రమాలకు ఎంతో చేయూత అందజేయడంలో స్వయం ప్రభ ఎప్పుడూ ముందుంటారని, వారికి వారి బంధువులు మరియు మిత్రబృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భువన గాయత్రి 108 కుండలాల మహా యజ్ఞం కర్నూల్ నగరంలో జరగడం ఎంతో శుభ పరిణామం అని ఎంతో పుణ్యా కార్యక్రమం అని ఈ కార్యక్రమానికి హరిద్వార్ నుండి గాయత్రి ఉపాసకులు వస్తున్నారని ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వయం ప్రభ దంపతులు,భువన గాయత్రి ఉపాసకులు నర్సప్ప, భువన గాయత్రి ఫౌండేషన్ అధ్యక్షులు జూలకంటి రఘునాథ్ రెడ్డి, హెల్పింగ్ హాండ్స్ సేవా సంస్థ హరి సింహ నాయుడు, వైద్యం రామానాయుడు, అంజి శెట్టి పాల్గొన్నారు.




# స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి





**(ప్రజా జ్యోతి రిపోర్టర్) కర్నూలు జూలై 14**,సిపిఎం నాయకుల హెచ్చరిక రాష్ట్రంలో ఉన్న టిడిపి కూటమి ప్రభుత్వం (డబల్ ఇంజనీర్ సర్కార్ ) ప్రజల ఇండ్లకు స్మార్ట్ మీటర్లు పెట్టడాన్ని ఉపసంహరించుకోకపోతే మరో విద్యుత్ ఉద్యమాన్ని చేపడతామని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈరోజు కర్నూల్ నగరంలోని స్థానిక విద్యుత్ సౌదా మందు వందలాదిమంది ప్రజలతో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బైఠాయింపు చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం న్యూ సిటీ కార్యదర్శి టి రాముడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న కూటమి నాయకులు చంద్రబాబు నాయుడు, లోకేష్, పవన్ కళ్యాణ్ 2024 ఎన్నికల కంటే ముందు బాదుడే బాదుడు అని బ్యానర్ పట్టుకుని స్మార్ట్ మీటర్లు వస్తే తగలబెట్టండి పగలగొట్టండి మీ వెంట మేమున్నామని చెబుతూ మేము అధికారంలోకొస్తే ఒక్క పైసా కరెంటు చార్జీలు పెంచము స్మార్ట్ మీటర్లు తీసుకుని రాము అని ప్రజలకు హామీ ఇచ్చిన విషయం ప్రజలందరికీ తెలుసు అని ఆయన తెలిపారు.వీళ్లు అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ కంటే మేమేఘనులమని చెప్పి ఈ సంవత్సరకాలంలో దాదాపు 20 వేల కోట్ల రూపాయలు సర్దుబాటు చార్జీల పేరుతో, సర్ఛ్ చార్జీలు పేరుతో భారం వేయడమే కాకుండా కొత్తగా స్మార్ట్ మీటర్ల విధానాన్ని తీసుకురావడానికి సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆయన విమర్శించారు. ప్రజలు కూడా స్మార్ట్ మీటర్లను తిరస్కరించాలని ఆయన పిలుపునిచ్చాడు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 2022 లో విద్యుత్ సంస్కరణలు తీసుకుని వచ్చిన తర్వాత బిజెపి పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు కూడా సహసించని కార్యక్రమాన్ని నాడు జగన్ ప్రభుత్వం చేపట్టడం వల్ల ప్రజలు బుద్ధి చెప్పి ఇంటికి పంపించారని ఆయన విమర్శించారు. ఉమ్మడి రాష్ట్రంలో 2000 సంవత్సరంలో చంద్రబాబు నాయుడు విద్యుత్ సంస్కరణలు తీసుకు వచ్చిన తర్వాత సంస్కరణలకు వ్యతిరేకంగా నాడు విద్యుత్ ఉద్యమం చేపట్టి ముగ్గురు కార్యకర్తలు బలిదానం చేసిన తర్వాత చంద్రబాబు నాయుడుకి ప్రజలు అధికారానికి చాలా దూరంగా పెట్టిన విషయాన్ని చంద్రబాబు నాయుడు గమనించాలని ఆయన ఘాటుగా విమర్శించారు. నాడు బుద్ధి చెప్పిన తర్వాత కూడా చంద్రబాబు నాయుడుకి జ్ఞానోదయం కలగలేదనేది చాలా స్పష్టంగా అర్థమవుతుందని కార్పొరేట్ కంపెనీ ఆదానికి ఊడిగం చేయడం కోసం మాత్రమే స్మార్ట్ మీటర్ల విధానాన్ని తీసుకుని వచ్చాడని ఆయన విమర్శించాడు. ఓట్లు వేసింది ప్రజల ఆదానీన చంద్రబాబు నాయుడు ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన విమర్శించారు. అలాంటప్పుడు ఎన్నికల ముందు ప్రజలకు ఎందుకు మోసపు మాటలు చెప్పారు. ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశాడు. స్మార్ట్ మీటర్లు అంటేనే ప్రీపెయిడ్ విధానాన్ని తీసుకురావడం అనేది చాలా స్పష్టమని ఆయన తెలిపారు. ఇప్పటికే కమర్షియల్ కాంప్లెక్స్ లు, ప్రభుత్వ కార్యాలయాల్లో స్మార్ట్ మీటర్లు పెట్టిన చోట ఇప్పుడున్న బిల్లు కంటే రెట్టింపు వస్తున్నాయని దానివల్ల ప్రజలు వ్యాపారస్తులు ఆందోళన చెందుతున్నారని ఆయన తెలిపారు. ఈ స్మార్ట్ మీటర్లకు తయారయ్యే ఖర్చు అంతా ప్రజలే భరించేలా సింగల్ ఫేస్ కైతే 8927 రూపాయలు, త్రీ ఫేస్కు అయితే 17,286 రూపాయలు ప్రజలే 93 నెలల్లో తన బిల్లుల ద్వారా చెల్లించాలని ఈ రకంగా ప్రజలకు తెలియకుండా ప్రజల నెత్తిమీద పదివేల నుంచి 17 దాకా భారాలు వేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ భారాలు వేయడం కోసమేనా ప్రజలు చంద్రబాబు నాయుడు కి ఓటు వేసి గెలిపించింది? రాత్రి ఒక రేటు పగలు ఒకరేటు మధ్యాహ్నం ఒకరేటు నిర్ణయించడం కోసమేనా పవన్ కళ్యాణ్ కి ఓటు వేసి గెలిపించింది. గంటకొక రేటు నిర్ణయించడం కోసం మేన లోకేష్ కి ఓటేసి గెలిపించింది దీనికి కూటమి నాయకులు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రీ పెయిడ్ విధానమంటేనే సెల్ఫోన్ కు ఏ రకంగా రీఛార్జ్ చేసుకుంటామో రాబోయే కాలంలో ప్రజలు విద్యుత్ సంస్థతో సంబంధం లేకుండా తమ సెల్లుకు రీఛార్జ్ చేసుకునే విధానం వల్ల ప్రజలకు తీవ్రమైన నష్టం జరుగుతుందనీ, రాష్ట్రంలో వందలాదిమంది ఉన్న మీటర్ రీడర్ల ఉపాధి పోతుందని కొత్త ఉపాధి ఇవ్వకపోయినా ఉన్న ఉపాధిని ఊడగొట్టడం కోసమేనా టిడిపి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించింది. ఇప్పటికైనా చంద్రబాబు నాయుడు మేల్కొని స్మార్ట్ మీటర్ల విధానాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ ప్రజలను అపీలు చేస్తుంది. మీ ఇంటి దగ్గరికి మీటర్ మార్చడం కోసం వస్తే తిరస్కరించండి మీరు ఏ పేరు చెప్పినా కొత్త మీటర్లు పెట్టుకోవద్దు . రాబోయే కాలంలో సిపిఎం పార్టీ ఇతర మహపక్ష పార్టీలు ప్రజాసంఘాలతో కలిసి గతంలో చేసిన విద్యుత్ ఉద్యమం లాగా మరో విద్యుత్ ఉద్యమాన్ని చేపడుతుందని ఆ ఉద్యమానికి ప్రజలు బలపరచాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు బి నిర్మల గారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి 2000 సంవత్సరంలో విద్యుత్ పోరాటం ద్వారా బుద్ధి చెప్పినప్పటికీ జ్ఞానోదయం కలగలేదని మరి అలాంటి తప్పే ఇప్పుడు చేస్తున్నాడని ఆమె విమర్శించారు స్మార్ట్ మీటర్లు వద్దు ప్రజలకు భారం అవుతాయి అని చెప్పిన ఆయనే నేడు ఉలుకు పలుకు లేకుండా మౌనంగా ఉంటూ కంపెనీ వాళ్ళను అధికారులను ప్రోమాయించి స్మార్ట్ మీట్లను దొంగతనంగా పెట్టడం సరైన పద్ధతి కాదని దీనివల్ల ప్రజలకు మోయలేని భారం పడుతుందని ఆమె తెలిపారు. పరిపాలన చేతగానప్పుడు రాజీనామా చేసి వెళ్లిపోవడం మంచిదని ప్రజలపై భారం వేసే అధికారం మీకు ఎవరిచ్చారు అని అంత ధైర్యం ఉంటే ఎన్నికల ముందు మేము అధికారంలోకి వస్తే భారాలు వేస్తామని ఎందుకు చెప్పలేదని ఆమె ఘాటుగా విమర్శించారు. నాడు జగన్ నేడు చంద్రబాబు ఇద్దరూ ఈ రాష్ట్ర ప్రజలను భారం వేసే వాళ్లే తప్ప రాష్ట్ర ప్రజలకు మేలు చేసింది శూన్యమని ఆమె విమర్శించారు ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి పనులు లేక చాలీచాలని ఆదాయాలతో బతికే ప్రజలపై స్మార్ట్ మీటర్ బాంబు ప్రజలపై వేయడం ప్రజల జీవితాలతో చలగాటమాడమేనని ఆమె ఘాటుగా విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కూటమి ప్రభుత్వం వస్తే స్మార్ట్ మీటర్లు మేము పెట్టము అని చెప్పిన మాట ప్రకారం స్మార్ట్ మీటర్ల విధానాన్ని రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. అనంతరం సిపిఎం పార్టీ ఓల్డ్ సిటీ కార్యదర్శి ప్రసంగిస్తూ సర్దుబాటు చార్జీలు సర్చార్జీల పేరుతో భారం వేయడమే కాకుండా కొత్తగా స్మార్ట్ మీటర్ల పేరుతో అదనపు భారం వేయడం బూర్జ్వా పార్టీలకు నైజం అని అందుకోసమే ప్రజలు మేలుకోవాలని స్మార్ట్ మీటర్లను తిరస్కరించాలని ఆయన పిలుపునిచ్చారు. అధికారుల నుండి స్పష్టమైన సమాధానం రాకపోవడంతో ప్రజలు రోడ్డుమీద బైఠాయించారు. విద్యుత్ అధికారులు ప్రజలకు తెలియకుండా మీటర్లు పెట్టము వాళ్ళు అనుమతిస్తేనే మీటర్లు పెడతాము అని స్పష్టమైన హామీ ఇచ్చిన తర్వాత ఆందోళన విరమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు అలివేలమ్మ నగేష్ గురు శేఖర్ నగర నాయకులు విజయ్ నరసింహులు సుధాకరప్ప సాయి బాబా షరీఫ్ అబ్దుల్లా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కోన ప్రభాకరరావు విగ్రహా పునఃస్థాపనకు బాపట్ల ప్రజల డిమాండ్



**బాపట్ల జూలై 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల పాత బస్టాండ్ సెంటర్‌లో మహనీయుడు, బాపట్ల ముద్దుబిడ్డ, మాజీ గవర్నర్ కోన ప్రభాకరరావు విగ్రహాన్ని పునఃస్థాపించాలని కోరుతూ బాపట్ల ప్రజలు కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.విఖ్యాత నాయకుడైన కోన ప్రభాకరరావు గారు మూడు సార్లు బాపట్ల ఎమ్మెల్యేగా, మూడు రాష్ట్రాలకు గవర్నర్‌గా సేవలందించారు. ఈ నేపథ్యంలో ఆయన విగ్రహాన్ని తొలగించిన స్థానంలోనే తిరిగి ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.ఈ మేరకు బాపట్ల డిఆర్వో గంగాధర్ గౌడ్‌కు ఎంపీపీ చిన్నపోతుల హరిబాబు, వైసీపీ నాయకులు కొండలరెడ్డి, గవిని కృష్ణమూర్తి, చెంచయ్య, చల్లా రామయ్య, మచ్చా శ్రీనివాసరెడ్డి, కర్లపాలెం కిషోర్ తదితరులు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా చల్లా రామయ్య మాట్లాడుతూ, కోన ప్రభాకరరావు బాపట్ల ఖ్యాతిని దేశ స్థాయికి తీసుకెళ్లిన మహనీయుడని, ఆయన విగ్రహాన్ని తక్షణమే పునఃస్థాపించాలని జిల్లా కలెక్టర్, మునిసిపల్ అధికారులు వెంటనే స్పందించాల్సిందిగా కోరారు.

## 14వ వార్డులో ఇంటింటికి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం



**గుంతకల్లు జులై 14 (ప్రజా జ్యోతి):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సుపరిపాలన లో తొలి అడుగు- ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమంలో భాగంగా సోమవారం గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాలతో గుంతకల్లు మండలం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి సూచనలతో ఈ సందర్భంగా క్లస్టర్ ఇంచార్జ్ సప్లయర్స్ హనుమంత్, యూనిట్ ఇన్చార్జ్ చిన్న ఎల్లప్ప,14వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఎన్.పద్మావతి ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మావతి వార్డులోని ప్రజలకు తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా పెంషన్స్, ఉచిత గ్యాస్ సిలిండర్స్ సంక్షేమ పథకాల గురించి వార్డు ప్రజలకు వివరిస్తూ వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వార్డు ప్రజలు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రతినెల 1వ తేదీన 4000 పింఛను ఇంటి వద్దకే అందిస్తున్నారని, తల్లికి వందనం పథకం ద్వారా ఇంటిలో కొంతమంది బడికి పోయే వారు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇచ్చారని సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో 14వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు టి.సరస్వతి,వాల్మీకి లక్ష్మి నారాయణ, తాటాకుల క్రిష్ణ మరియు రమేష్ పాల్గొనడం జరిగినది.

## సంఘాలకు సమావేశాలే ప్రాణం

వెలుగు ఏపీయం ఖాదర్ వల్లి



**వీరబల్లి ప్రజా జ్యోతి జూలై 14** వీరబల్లి మండలం పెద్దివీడు పాత పంచాయతీ భవనంలో జరిగిన పెద్దివీడు గ్రామ సమాఖ్య 3 జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుచు సమావేశలు లేని సంఘాలు భవిష్యత్తు లో సమస్యలోస్తాయన్నారు.సమావేశాల్లో లావాదేవీలు, పుస్తకనిర్వహణ, సంఘ నిర్ణయాలు తప్పనిసరిగా జరగాలన్నారు. వార్షిక నివేదిక సభ్యులకు వినిపించి, నూతన కార్యావర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. సమాఖ్య అధ్యక్షురాలిగా ఆర్. నవిత, కార్యదర్శిగా జె. గంగాదేవి, కోశాధికారిగా పి. వెంకటమని లను ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో సీసీ కృష్ణయ్య, విఓఏ హేమలత, సభ్యులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు



**( ప్రజా జ్యోతి రిపోర్టర్) కర్నూలు జూలై 14** ముఖ్య మంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి మరియు భారీ పరిశ్రమల మంత్రి వర్యులు శ్రీ భరత్ గారి ఆదేశాల మేరకు ఈ రోజు కర్నూలు లోని 4 వా వార్డ్ ఇంఛార్జి ఉట్ల రమేష్ గారి ఆధ్వర్యంలో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో టూరిజం డైరెక్టర్ షేక్ ముంతాజ్ గారు, సయ్యద్ బాషా గారు , ఇలియాస్ బాషా గారు, మున్వర్ గారు, నరసింహ గారు, జావేద్ గారు నాగరాజు గారు, ఫాయాజ్ గారు, భాస్కర్ గారు, హరి గారు నాగేశ్వరి గారు పద్మ గారు వసీమ్ గారు షాహిన్ గారు పాల్గొన్నారు. వార్డ్ ప్రజలు అందరూ గత ప్రభుత్యం కంటే బాబు గారి పాలన చాలా బాగుంది అని అందరికీ తల్లికి వందనం పథకం అమలు అయిందని సంతోషం వ్యక్తం చేశారు.

## నేరాల రాజధానిగా బిహార్

**పట్నా:** బిహార్ అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో రాజకీయ పార్టీలు విమర్శలకు పదును పెడుతున్నాయి. రాష్ట్రంలో ఇటీవల చోటు చేసుకున్న వరుస హత్య ఘటనలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. 'దేశ నేరాల రాజధాని'గా బిహార్ మారిందని విమర్శించారు. నిరుద్యోగ యువత హత్యలు చేస్తూ గూండాలుగా మారుతుంటే.. సీఎం నీతీశ్‌కుమార్ మాత్రం తన కుర్చీని కాపాడుకునేందుకే తాపత్రయపడుతున్నారని విమర్శించారు. మరోవైపు భాజపా మంత్రులు కమీషన్లు దండుకుంటున్నారని ఆరోపిం చారు. ఈసారి ఓటు అనే ఆయుధాన్ని ప్రభుత్వాన్ని మార్చడానికి మాత్రమే కాకుండా.. బిహార్‌ను కాపాడేందుకు వినియోగించాలని పిలుపునిచ్చారు. బిహార్‌లో ఆదివారం దారుణం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. పట్టపగలు ఓ లాయర్‌ని దుండగులు తుపాకీతో కాల్చి చంపారు. అంతకుముందు ప్రముఖ వ్యాపారవేత్త గోపాల్ ఖేమ్కా, భాజపా నేత సురేంద్ర కేవాట్‌లు హత్యకు గురయ్యారు. వారం రోజుల వ్యవధిలోనే ముగ్గురు ప్రముఖ వ్యక్తులు హత్యకు గురవ్వడం రాష్ట్రంలోని శాంతిభద్రతలపై ప్రశ్నలు రేకెత్తిస్తోంది.

# 13వ వార్డు టిడిపి ఇంచార్జ్ కాట్రాజ్ ఆధ్వర్యంలో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం





**బద్వేల్ జూలై 14 (ప్రజా జ్యోతి న్యూస్)** స్థానిక పట్టణంలోని సిద్ధవటం రోడ్డు 13 వ వార్డ్ ఇంచార్జ్ కాట్రాజ్ ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యువనేత రితేష్ రెడ్డి హాజరయ్యారు, యువనేత రితేష్ రెడ్డి గారికి స్థానిక టిడిపి ఇంచార్జ్ కాట్రాజు బాణసంచా పేల్చుతూ శాలువా పూలమాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం యువనేత రితేష్ రెడ్డి స్థానిక టిడిపి నాయకులతో కలిసి సుమిత్ర నగర్, మహబూబ్నగర్ వీధులలో గడపగడపకు వెళ్లి కూటమి ప్రభుత్వం అందించే పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు, అక్కడి స్థానికులు పలు సమస్యలను యువనేత రితేష్ రెడ్డి దృష్టికి తెచ్చారు. వారి సమస్యలను పరిష్కరించాలని అక్కడే ఉన్న సచివాలయ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు నాగేంద్ర, టిడిపి పట్టణ అధ్యక్షులు వెంగళరెడ్డి, బిగ్ బాస్, నాగభూషణం, ఆలంగీర్, పి అర్ పి భాష, శివయ్య స్వామి, ఖాజా, డిష్ ప్రతాప్, రైస్ మిల్ ప్రసాద్, సురేష్, షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# జూలై 17వ తేదీన సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ మొదటి నియోజకవర్గ మహాసభ జయప్రదం చేయండి




**బద్వేల్ జూలై 14 (ప్రజా జ్యోతి న్యూస్)** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ మొట్టమొదటి నియోజకవర్గ మహాసభ స్థానిక ఎన్జీవో హోం నందు జులై 17వ తేదీ గురువారం నాడు జరగనున్నదని, మహాసభకు బద్వేల్ నియోజకవర్గంలోని ప్రజలు, వామపక్ష శ్రేయోభిలాషులు, అభ్యుదయవాదులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని సోమవారం ఉదయం స్థానిక బద్వేల్ పట్టణంలోని భగత్ సింగ్ నగర్ లో గల పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యులు సంగటి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందుబాటులో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని ఉన్న చందంగా బద్వేల్ నియోజకవర్గంలో అన్ని రకములైన ప్రకృతి సంపద, వనరులు ఉన్నప్పటికీ పాలక పార్టీల మరియు ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం కారణంగా వెనకబాటుతనానికి గురైందని, నియోజకవర్గం అభివృద్ధి బాట పట్టాలంటే పోరాటాలు ఉద్యమాలే మార్గమని తెలియజేశారు. అందులో భాగంగానే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ మొట్టమొదటి మహాసభ జూలై 17వ తేదీ గురువారం నాడు స్థానిక బద్వేల్ పట్టణంలోని ఎన్జీవో హోం నందు నిర్వహించుకుని ఈ మహాసభ వేదికగా నియోజకవర్గ అభివృద్ధికి కావలసిన భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకొని ముందుకు సాగనున్నామని, ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి బుగత బంగారు రావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఉదయ్ కిరణ్ గార్లు హాజరుకానున్నారని, కావున నియోజకవర్గంలోని అభ్యుదయవాదులు, మేధావులు, వామపక్ష పార్టీ అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున ఈ మహాసభలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చంద్రమోహన్ రాజు, జకరయ్య నియోజకవర్గ పార్టీ నాయకులు రామరాజు, కే బాబు, నారాయణ, చంద్రపాల్, గంటా మహబూబ్బాషా, పాండు తదితరులు పాల్గొన్నారు.

# మామిడి లో దిగుబడి పెరగాలంటే రైతులు తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులు

**ఉద్యానవన శాఖ అధికారిని పి సింధూరి**

**లక్కిరెడ్డిపల్లి జులై 14(ప్రజా జ్యోతి)** సోమవారం మద్దిరేవుల పంచాయితీ రెడ్డివారి పల్లి గ్రామంలో రైతులను కలిసి మామిడి తోటలు పరిశీలించి కాయల కోత తర్వాత మామిడిలో ఆచరించాల్సిన యాజమాన్య పద్ధతులు గురించి ఉద్యాన అధికారి సింధూరి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించడం జరిగింది సంవత్సరంలో కేవలం ఒక్కసారీ మాత్రమే పంటనిచ్చే మామిడిలో మంచి దిగుబడులు పొందాలంటే కాయలు కోసినప్పటి నుంచే తోటల్లో తగు జాగ్రత్తలు పాటించాలి.. ఇందులో చెట్ల ఆకారం నిర్వహణ, తల మార్పిడి మరియు పునరుద్ధరణ చర్యలు ముఖ్యమైనవి. ముదురు తోటల్లో కొమ్మలు బాగా పెరిగి కలిసి పోవడం వల్ల సూర్యరష్మీ సోకక చీడపీడల బెడద పెరిగి సస్యరక్షణ చర్యలు కష్టం కావడంతోపాటు దిగుబడులు నాణ్యత తగ్గుతాయి. కాయలు కోసిన తర్వాత 15 నుంచి 20 రోజు లు చెట్టుకు విశ్రాంతి ఇవ్వాలి. జూలై 15 నుండి ఆగస్టు 15 లోపల కత్తిరింపులు చేపట్టాలి. అడ్డదిడ్డంగా పెరిగిన కొమ్మలు ఎండిన కొమ్మలు పూర్తిగా కత్తిరించి తొలగించాలి. గుబురుగా పెరిగిన చెట్లల్లో సూర్యరశ్మి గాలి లోపలికి ప్రసరించేలా తలపైన కొమ్మలను కత్తిరించాలి. అవసరమైతే తూర్పు పడమర దిక్కులలో కూడా కొమ్మలను కత్తిరించి గుబురుగా లేకుండా సూర్యరశ్మి గాలి చెట్టు లోపలికి చేరేలా చెయ్యాలి. వ్యవసాయ పనులకు అడ్డం లేకుండా నేలపై తాకుతున్న కొమ్మలను కూడా మొదటికి కత్తిరించి తొలగించాలి. ఎండిన పూతకాడల ద్వారా ఎండు తెగులు వ్యాపించే అవకాశం ఉంది కనుక వీటిని వర్షాకాలం రాకముందే తొలగించాలి. బంగినపల్లి నీలం రకాలలో ప్రతిఏటా కొమ్మలను కత్తిరించి చెట్లపై నలువైపులా కాంతి గాలి సోకేలా చేయడం చాలా అవసరం. కత్తిరింపులు చేసిన వెంటనే పెద్ద కొమ్మల భాగానికి 10 గ్రాముల కాపరాక్సి క్లోరైడ్ ప్లస్ 6 గ్రాముల కార్బరిల్ లీటర్ నీటికి కలిపిన ద్రావణం పూయాలి మరియు చెట్టు పూర్తిగా తడిచేలా మూడు గ్రాముల కాపరాక్సి క్లోరైడ్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి.ముదురు తోటల్లో అన్ని చెట్లపై ఆకార నిర్వహణ ప్రక్రియ చేయాలి. అవసరం మేరకు నాటు రకాలు నాణ్యతలేని రకాలు దిగుబడి ఇవ్వని చెట్లను తల మార్పిడి విధానంలో లాభసాటి రకాలుగా మార్చుకోవాలి. జులై ఆగస్టు నెలలో తొలకరి వర్షాలు పడగానే వాలుకు అడ్డంగా దున్నాలి. నీటి వసతి కలిగిన తోటల్లో ఒక చెట్టుకు ఒక కిలో యూరియా ఐదు కిలోల సూపర్ ఫాస్ట్ పెట్ మరియు 750 గ్రాముల మ్యు రేట్ ఆఫ్ పొటాష్ వేయాలి. వర్షాధార తోటల్లో అయితే ఆగస్టు నెలలోనే రెండు కిలోల యూరియా ఐదు కిలోల సూపర్ మరియు ఒకటి పాయింట్ ఐదు కిలోల మ్యూ రేట్రే ఆఫ్ పొటాష్ వెయ్యాలి. పొలంలో ఖాళీలు ఉన్నట్టయితే




మూడు సంవత్సరాల వయస్సు మొక్కలు తెచ్చి ఖాళీలలో నాటి పెంచాలి. ఏరువులను చెట్టు మొదలుకు నాలుగు నుండి ఐదు అడుగుల దూరంలో చేసిన గాడిలో వేసి మట్టిలో నీరు కలిపి పారించాలి. జులై ఆగస్టులో పచ్చి రొట్టె పైరైన జనుము జీలుగా పిల్లి పెసర అలసంద ఉలవలు లాంటి పంటలు వేసి పూత దశలో కలియదున్నాలి. జింక్ మరియు బోరాన్ ధాతువుల లోపాలు సాధారణంగా మామిడిలో కనిపిస్తాయి ఈ సూక్ష్మధాతువుల లోపాలను నివారించడానికి ఐదు గ్రాముల జింక్ సల్ఫేట్ మరియు రెండు గ్రాముల బోరా లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి లేదా ఫార్ములా 4 పొడిని లీటరు నీటికి ఐదు గ్రాముల చొప్పున కలిపి 20 రోజుల వ్యవధిలో రెండు మూడు సార్లు పిచికారి చేయాలి. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి పి సింధూరి వీహెచ్ఎ గ్రామ రైతులు పాల్గొన్నారు..

# పలు కుటుంబాలకు మాజీ స్పీకర్ తమ్మినేని పరామర్శ

**వైస్ ఎంపీపీ వందాన శ్రీదేవి,వెంకట్రావు కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన తమ్మినేని**

**పొందూరు,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు,బూర్జ శ్రీకాకుళం మండలాల్లో పలు కుటుంబాలను మాజీ స్పీకర్,వైఎస్సార్సీపీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం పరామర్శించారు. పొందూరు మండలం రాపాక గ్రామంలో వైస్ ఎంపీపీ వండాన శ్రీదేవి మాతృమూర్తి ఇటీవల మృతి చెందారు.ఈ విషయం తెలిసిన తమ్మినేని సోమవారం నాడు శ్రీదేవి ,వెంకట్రావ్ లను పరామర్శించి ఓదార్చారు. వీటితో పాటు బూర్జ మండలం డొంకలపర్తి గ్రామంలో ఇటీవల మృతి చెందిన వైయస్సార్ పార్టీ కార్యకర్త చందక సత్యనారాయణ, , శ్రీకాకుళం ఉమా గురు బాబు కుమారుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయా కుటుంబాలను పరామర్శించి , ఆ కుటుంబాలను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో



పొందూరు జడ్పిటిసి లోలుగు కాంతారావు,పొందూరు మండల పార్టీ అధ్యక్షుడు కొంచాడ రమణ మూర్తి ,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పప్పల రమేష్ కుమార్, ఏ.ఎం.సి మాజీ ఛైర్మెన్ బాడాన సునీల్,బూర్జ ఎంపీపీ ప్రతినిధి కర్నెన నాగేశ్వరరావు ,జెడ్పిటిసి బెజ్జిపురపు రామారావు, ,మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు గుమ్మడి రాంబాబు ,, ,మాజీ ఎస్



సి సెల్ జిల్లా అధ్యక్షుడు బాన్న రాము, మాజీ డిసిఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాం నాయుడు, తోత్తడి సురేష్ ,వావిలపల్లి మురళి,వండాన సూరపు నాయుడు, కొన్న సత్తిబాబు, గోరింట కృష్ణ, ఇప్పిలి రామారావు తదితర వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఐటిఐ లో రెండో విడత అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోండి

**గుంతకల్లు జులై 14 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు ప్రభుత్వ ఐటిఐ నందు 2025-2026 సంవత్సరమునకు గాను మొదటి విడత జరపగా మిగిలిపోయిన సీట్లను భర్తీ చేయుటకు గాను రెండవ విడత అడ్మిషన్స్ అప్లై చేసుకొనుట కొరకు ఈ నెల 20-07-2025 వరకు గడువు పొడిగించడం అయినది. కావున అర్హత కలిగిన అభ్యర్థులు ఆన్లైన్ లో అప్లై చేసుకొనవలయును. ఆన్లైన్ నందు అప్లై చేసుకున్న వెంటనే మీ యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్లను దగ్గరలోనే ప్రభుత్వ ఐటిఐ నందు వెరిఫికేషన్ చేయించుకోవలయును సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ చేయిం చుకున్న అభ్యర్థులు మాత్రమే కౌన్సిలింగ్ కు అర్హులు, దరఖాస్తు సమర్పించుటకు చివరి తేదీ 20-07-2025, సర్టిఫికె ట్స్ వెరిఫికేషన్ చేయించుకొను టకు ఆఖరి తేదీ 22-07-2025 మధ్యాహ్నం 1 గంట వరకు సమయం ఉంటుందని, మెరిట్ ఆధారంగా నిర్వహించడం జరుగుతుందని గుంతకల్లు ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ ఎస్.బద్రీనాథ్ తెలిపారు. గుంతకల్లు ప్రభుత్వ ఐటిఐ యందు గల కోర్సులు

## ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోండి:

**ఎస్పీ తుషార్ డూడి**





**బాపట్ల జూలై 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ వివిధ మండలాల నుంచి వచ్చిన 68 మంది ఫిర్యాదుదారుల నుంచి సమస్యలను స్వీకరించారు.కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాలు, ఆర్థిక మోసాలు వంటి అంశాలపై వచ్చిన అర్జీలను చట్టపరంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎస్పీ భరోసా ఇచ్చారు.పోలీస్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రజల సమస్యలు నిర్దిష్ట గడువులో పరిష్కరించాలని, నిర్లక్ష్యం జరిగితే ఉపేక్షించబోమని హెచ్చరించారు. చర్యలపై నివేదికలు పోలీస్ కార్యాలయానికి తప్పనిసరిగా పంపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ డీఎస్పీ జగదీష్ నాయక్, పిజిఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అనంతగిరి మండలం తెలుగుదేశం పార్టీ సంస్థగత ఎన్నికలషెడ్యూల్ విడుదల.

**అనంతగిరి మండలం జులై 14. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు పార్టీ సంస్థ గత గ్రామ కమిటీల ఎన్నికలు నిర్వహించాలని ఆదేశాలు జారీ కాగా ఎన్నికల నిర్వహణలో భాగంగా అనంతగిరి మండలంలో గల24. గ్రామపంచాయతీలుకుసంబంధించి తేదీలను ఖరారు చేశారు. 15.వతే.దీ మంగళవారం నాడు రొంపల్లి. గరుగుబెల్లి. గుమ్మ కోట భీం పోలు. 16.న చిలకలగేడ్డ. కాశీపట్నం కొత్తూరు. ఎన్. ఆర్. పురం. 17. గుమ్మ.పెద్ద బిడ్డ. లనంగుమర్తి . వాలాసి. 18.పైనంపాడు. వేంగడా. అనంతగిరి. ఎగువ శోభ.. 19వ తేదీ శనివారం నాడు జీనబాడు. పెద్దకోట. పినకోట. కవర్ల పంచాయతీల కేంద్రాలలో అనంతగిరి మండలం పార్టీ ఎన్నికల అబ్జర్వర్ బుజ్జి సమక్షంలో ఎన్నికల నిర్వహణ జరుగుతుందనిపార్టీ అధ్యక్షుడు సుబ్బారావు తెలిపారు.కార్యకర్తలు నాయకులు తప్పక హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

## ఒకటవ తేదీ రాగానే నెల జీతం లాగా అవ్వ తాతలు, వికలాంగుల ఎన్టీఆర్ భరోసా పెన్షన్ తో ముఖంలో సంతోషం, కుటుంబ సభ్యులలో గౌరవం

**వృద్ధులు వికలాంగులు కుటుంబానికి భారం కాదు ఆధారమ**
**య్యారు:ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**



**గుంతకల్లు జులై 14 (ప్రజా జ్యోతి):** వృద్ధులు, వికలాంగు లు కుటుంబానికి భారం కాదు అని ఒకటవ తేదీ రాగానే నెల జీతం లాగా అవ్వ తాతలు, వికలాంగుల ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఇవ్వడంతో అవ్వ, తాతలు,వికలాంగుల ముఖం లో సంతోషం,కుటుంబ సభ్యులలో గౌరవం కనిపిస్తుందని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు.సోమవారం గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి గుంతకల్లు మండలం దోసలోడికి గ్రామం మరియు సంగాల గ్రామం నందు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గ్రామ ప్రజలను కలసి వారి సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకు న్నారు.ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయిన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమని ప్రజల వద్దకు పంపుతు న్నారని చంద్రబాబు ముఖ్య మంత్రి అయ్యాక అవ్వా తాతలకు పెన్షన్ 4000వేలు చేసారు,మహిళలకు సంవత్స రానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నారు.మరీ ముక్యంగా తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంత మంది చదివే పిల్లలు ఉంటే అంతమందికి వారి తల్లుల ఖాతాలో డబ్బులు జమ చేసారు,ఇంతకుముందు ప్రభుత్వం లో ఇంట్లో ఒకరికి మాత్రమే అమ్మ ఒడి పథకం కింద డబ్బులు ఇచ్చే వారు మన కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజా సంక్షేమం కోరే మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల కు మేలు చేసేందుకు సూపర్ సిక్స్ లో చెప్పిన హామీలు అన్నీ నెరవేరుస్తూ వస్తున్నారని తప్పకుండా ప్రజలందరూ మళ్ళీ చంద్రబాబు ని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమం లో గుంతకల్లు పట్టణ మరియు మండల కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు దోసలోడి కి గ్రామ మరియు సంఘాల గ్రామం ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ సేవలు యథావిధిగా కొనసాగించాలి

**ప్రజా జ్యోతి రిపోర్టర్ మధు పామిడి** ఐఎంఎస్ ఆధ్వర్యంలో ఐ ఎం ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ వంక రాజు కాలువ వెంకటేశు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న.... ఆర్డిటి, ఎఫ్ సి ఆర్ ఏ పునరుద్ధరణకై సోమవారం నుండి 100 గంటల రిలే నిరాహార దీక్షలో పాల్గొని మద్దతు ఇచ్చిన భారతీయ భీమ్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు జై భీమ్ రామాంజనేయులు గారు, రాష్ట్ర అధ్యక్షులు పామిడి సాకే ఓబులేసు గారులి పామిడి మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ వద్ద ఐఎంఎస్ ఆధ్వర్యంలో ఆర్డిటి సేవలను పునరుద్ధరించే చర్యలను కేంద్ర ప్రభుత్వం వెంటనే చేపట్టాలని 100 గంటల రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ఐక్య మాదిగ సమాజ్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ వంక రాజు కాలవ వెంకటేష్ గారికి మద్దతు తెలిపిన భారతీయ భీమ్ సేన నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ సేవలు యథావిధంగా కొనసాగించాలని పేదలకు న్యాయం జరగాలన్నారు. ఆర్డిటి ఎఫ్సీఆర్ఎ రెన్యూవల్ పునరుద్దించేందుకు చర్యలు చేపట్టాలన్నారు.కరువు పీడిత ప్రాంతాల్లో ఆర్ధిటి కల్పతరువు అని, 1969లో విన్సెంట్ ఫెర్రర్,అన్నే ఫెర్రర్ దంపతులచే రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ అనంతపురం జిల్లాలో స్థాపించబడిందన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోని పేదరికం,బాధలు, అన్యాయాలను నిర్మూలించడానికి సమాన అవకాశాలు ,సంపదను అందరికి అందించడానికి సంస్థను ప్రారంభించిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో సంస్థను ఏర్పాటు చేసి కరువు పీడిత ప్రాంతాల్లో 'ఫుడ్-ఫర్-వర్క్ కార్యక్రమాన్నిప్రారంభించి, తద్వారావేలాదిగా బావులు తవ్వటం,లక్షలాది గృహాల నిర్మాణం,కుష్టు వ్యాధి కేంద్రం స్థాపన వంటి పనులు చేపట్టిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రారంభించి కూలీలను రైతులుగా మార్చడంలో సహాయపడిందన్నారు. గ్రామీణ సమాజంలో పేదరికం ,బాధలు, అన్యాయాలను తొలగించి,స్థిరమైన అభివృద్ధి ద్వారా సమాజాన్ని సాధికారపరచడం జరిగిందన్నారు. మహిళలు, పిల్లలు ,వైకల్యంఉన్నవ్యక్తులు, గిరిజన వర్గాల అభివృద్ధి కోసం ఆర్డిటి సంస్థ ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. విద్య, వైద్యం,గృహనిర్మాణం, స్థిరమైన జీవనోపాధి, సాంస్కతిక, క్రీడా కార్యక్రమాల ద్వారా పేదల అభ్యున్నతికి తీవ్రంగా కృషి చేసిందన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో విద్యా సౌకర్యాలను మెరుగుపరచడం, దానికి మొబైల్ లైబ్రరీలు,ట్యూషన్ స్కూళ్లు ఏర్పాటు చేయడమే కాకుండా స్కాలర్ షిఫ్ అందిస్తోందన్నారు. బత్తలపల్లి, కల్యాణదుర్గం, కనేకల్లు లో రెండు సెకండరీ ఆసుపత్రులు, ఒక ప్రైమరీ హెల్త్కేర్ సెంటర్ స్థాపించిందని తెలిపారు. ఇక్కడ రోజువారీగా 3,000 మంది పేదవారు ఈ ఆసుపత్రుల సేవలను వినియోగించుకొంటూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఆదాయ ఉత్పత్తి, కార్యక్రమాలు,వృత్తి, శిక్షణలు, మహిళల భద్రత, సమానత్వం కోసం పలు కార్యక్రమాలు నిర్వహించింద న్నారు. వైక్యల్యంతో బాధపడుతున్న వారి కోసం కమ్యూనిటీ బేస్డ్ రిహాబిలిటేషన్ సెక్టర్ స్థాపించి కృత్రిమ అవయవాలు,పునరావాస కేంద్రాలు, ఉపాధి అవకాశాలు అందిస్తోంద న్నారు. వేలాది మంది రైతులకు మైక్రో ఇరిగేషన్ వ్యవస్థలు అందించి, నీటి ఆదా,ఉత్పత్తి పెంపు సాధించిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గృహనిర్మాణం, రోడ్లు, తాగునీటిసౌకర్యాలు కల్పిస్తున్నద న్నారు. 2012లో ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ కార్పొరేషన్ నుండి గృహ నిర్మాణంలో అత్యుత్తమ సేవలకు గుర్తింపు లభించిందన్నారు. ఫెర్రర్ మరణానంతరం ఆయన కుమారుడు మంచో ఫెర్రర్ పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందారన్నారు. పేదల సంస్థగా పేరొందిన రూరల్



డెవలప్మెంట్ ట్రస్ట్ సేవలను కేంద్ర ప్రభుత్వం కాలరాయాలని అనుకోవడం శోచనీయమన్నారు. ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ (ఎఫిసిఆర్ఎ) కింద వివిధ దేశాల నుంచి ఆర్డీటీకి అందుతున్న సహాయానికి సంబంధించి రెన్యూవల్ పునరుద్ధరణను నిలిపివేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ నిధులే కాకుండా నేరుగా విదేశాల నుంచి నిధులు తెచ్చి, అనంతపురం జిల్లాతో పాటు రాయలసీమలోని అన్ని ప్రాంతాల్లో వెనకబడిన వర్గాల అభివృద్ధి కోసం మంచో ఫెర్రర్ కృషి చేస్తున్నారన్నారని తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో సంస్థ చేపట్టిన సేవలు ప్రస్తుతం ఏపీతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాలకు విస్తరించాయన్నారు. కేంద్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయంతో రాయలసీమ ప్రాంతంలో రాజకీయాల కతీతంగా పోరాటానికి అన్ని వర్గాల ప్రజలు సమాయత్తమవుతున్నారని తెలిపారు .తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి,ఆర్డిటి సంస్థకు వివిధ దేశాల నుండి అందే ఆర్థిక సహాయానికి సంబంధించిన ఎఫ్సీఆర్ఎ రెన్యూవల్ పునరుద్ధరించే విధంగా తగు చర్యలు చేపట్టాలన్నారు.

# వైసిపి ఐదేళ్ల అవినీతి పాలనలో ప్రజలను ఇబ్బందులు పెట్టింది

ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నందిగామ, జూలై 14 (ప్రజాజ్యోతి)** నందిగామ నియోజకవర్గంలో వైసీపీ నేతల క్రూర రాజకీయాలపై ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. నందిగామ నియోజకవర్గంలో గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అవినీతి,అరాచకాలతో ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన వైసీపీ నేతలు ఇప్పటికీ సిగ్గులేకుండా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తీవ్రంగా ఖండించారు. వైసీపీ నేత మొండితోక అరుణ్ కుమార్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను ఆమె గట్టిగా తిప్పికొట్టారు.నందిగామ నియోజకవర్గంలో గత ఐదేళ్ళ వైసీపీ పాలనలో అన్నదమ్ములు కెలికి కెలికి నాశనం చేశారు. వారి దుర్మార్గాలకు ప్రజలు బుద్ధి చెప్పి, ఎన్నికల్లో 11 సీట్లతో చీదరించుకున్నారు. అయినా, సిగ్గులేకుండా 'రప్ప రప్ప' అంటూ మీటింగ్‌లు పెట్టి, కార్యకర్తలను రెచ్చగొట్టి బలిచేస్తున్నారు,అని సౌమ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రాన్ని దూసుకెళ్తుందని, ఈ ప్రగతిని ఎవరూ ఆపలేరని ఆమె స్పష్టం చేశారు. చంద్రబాబు నేర్పిన సంస్కారమే మమ్మల్ని ఆపుతోంది. లేదంటే, వైసీపీ నేతల క్రూర రాజకీయాలకు ఎటువంటి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందో మీ విజ్ఞతకే వదిలేస్తున్నాం, అని ఆమె హెచ్చరించారు.అధికారం కోల్పోయిన తర్వాత కూడా వైసీపీ




నాయకులు జగన్ రెడ్డి నేతృత్వంలో అసత్య ఆరోపణలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలతో రాష్ట్ర శాంతిని భగ్నం చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆమె ఆరోపించారు. ఇంకా జ్ఞానోదయం కాకుండా నోరు అదుపులో పెట్టుకోకపోతే, వైసీపీ నేతలు తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారు, మొండితోక సోదరులు ఖమ్మం కి కూడా పరిమితం కాకుండా అయిపోతారని తంగిరాల సౌమ్య గట్టిగా హెచ్చరించారు. నందిగామ ప్రజలు కూటమి ప్రభుత్వంపై పూర్తి నమ్మకంతో ఉన్నారని, వైసీపీ గత పాలనలో అరాచకాలను సహించిన ప్రజలు ఇప్పుడు సంక్షేమ, అభివృద్ధి మార్గంలో పయనిస్తున్నారని ఆమె పేర్కొన్నారు.

# వైఎస్సార్సీపీకి రప్పా..రప్పా అనే దమ్ముందా

**నైతిక విలువలు గురించి మాట్లాడే హక్కు వైసీపీకి లేదు**
**మార్కెట్ యార్డ్ చైర్మన్ మండల అధ్యక్షులు కోగంటి బాబు**

**కంచికచర్ల, జులై 14 (ప్రజాజ్యోతి)** 2024 ఎన్నికలలో రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయినా లేక నందిగామలో తన సోదరుడు మొండితోక జగన్ మోహన్ రావు ఓడిపోయిన తన శాసన మండలి పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించిన మొండితోక అరుణ్ కుమార్ కు నైతిక అర్హత లేదని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోగంటి వెంకట సత్యనారాయణ (బాబు) తీవ్రంగా విమర్శించడం జరిగినది. కంచికచర్ల పట్టణ కార్యాలయంలో సోమవారం టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ఏఎంసి చైర్మన్ కోగంటి బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నందిగామలో మొండితో ఒక జగన్మోహన్రావు ఓడిపోయినప్పటికీ శాసనమండలి పదవికి రాజీనామా చేయకుండా పారిపోయిన మొండితోక అరుణ్ కుమార్ కు రాజకీయాలలో కొనసాగే అర్హత లేదని బాబు అన్నారు. ఇటువంటి వ్యక్తి నందిగామ నియోజకవర్గంలో వచ్చే ఎన్నికలలో రప్పా..రప్పా అనే దమ్ము ఎక్కడుందని బాబు ప్రశ్నించారు. వైయస్సార్సీపి నాయకులారా నందిగామ ప్రజలు మిమ్మల్ని రఫ్ ఆడకుండా చూసుకోండి. కూటమి ప్రభుత్వం నైతిక విలువలతో ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల కోసం పనిచేస్తుందని అది చూచి ఓర్వలేక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అవాకులు చవాకులు పేరుతోందన్నారు. నైతిక విలువలు, రాజకీయ విలువలు లేని మొండితోక అరుణ్ కుమార్ కు మాట్లాడే అర్హత ,హక్కు కూడా ఈ నియోజకవర్గంలో లేవని ఆయన ఛాలెంజ్ చేశారు. ఎవరినైనా విమర్శించే ముందు తమ పరిస్థితి ఏమిటి అనేది అర్థం చేసుకోవాలని అలానే నందిగామలో మొండితోక బ్రదర్స్ కౌరవ రాజ్యం నశించిపోయిందన్నారు. నోరు అదుపులో పెట్టుకుని



మాట్లాడితే మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ పార్టీ అధ్యక్షులు వేమా వెంకట్రావు గుత్త రత్నం గుర్రం రామకృష్ణ నందిగామ నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జీ లక్ష్మణరావు టిడిపి మండల పార్టీ ఉపాధ్యక్షులు పంచాయితీవార్డు మెంబర్ గుత్తఓంకార్ గూడవల్లి గణేష్ వేమ కిషోర్ బుద్ది సూర్య ప్రకాష్ శేషం కనరత్నం మాదాసు సురేష్ శంకర్ బర్రె వాసు బర్రె కల తోటి అజయ్ కామా జయరాజు గొర్రెపాటి వాసు బొక్క దేవానందం తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్మార్ట్ మేటర్ల ఏర్పాటును ప్రభుత్వం వెంటనే తొలగించాలి

నందిగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ
ఇన్చార్జి, మందా వజ్రయ్య,
జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పీటర్ జోసెఫ్

**కంచికచర్ల, జూలై 14 (ప్రజాజ్యోతి)** పెరిగిన విద్యుత్ ధరలు తగ్గించాలంటూ ఎన్టీఆర్ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ, నందిగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కంచికచర్ల పవర్ సబ్ స్టేషన్ నందు సోమవారం నాడు నిరసన కార్యక్రమం నిర్వహించారు..ఈ సందర్భంగా నందిగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మందా వజ్రయ్య, జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పీటర్ జోసెఫ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ట్రూ అప్ చార్జీల పేరిట విద్యుత్ ధరలను పెంచి సామాన్యుల ప్రజలకు భారంగా మారిందని నాటి ప్రతిపక్షంలో ఉన్న టిడిపి ఆరోపించి, తాము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలను తగ్గిస్తామని ఎన్నికలలో హామీ ఇచ్చారని, అది నమ్మిన ప్రజలు అధికారం కట్టబెడితే నేడు అధికారం చేపట్టిన తర్వాత టిడిపి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీను అటకెక్కించారని అంతేగాక ట్రూ అప్ చార్జీలే పెను భారంగా మారిన నేడు కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలను పెంచి ప్రజల నడ్డి విరిచారని ట్రూఆఫ్ చార్జీలే కాకుండా ఎఫ్.పి.పి.సి.ఎ పేరిట పాత బకాయిలను కరెంట్ బిల్లులో జోడించి అదనంగా వసూలు చేపట్టారని దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మరియు విద్యుత్ శాఖ మంత్రివర్యులు దృష్టికి తీసుకువెళ్లి వెంటనే విద్యుత్ ఛార్జీలు తగ్గే విధంగా చర్యలు తీసుకోవాలని యువజన కాంగ్రెస్ పార్టీ నందిగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.గతంలో ప్రతిపక్షంగా ఉన్నప్పుడు వైసిపి ప్రభుత్వం ఆదానీ వ్యవస్థకు సంబంధించిన స్మార్ట్ మీటర్ల కొనుగోలుపై రచ్చ చేసి స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేస్తే వాటిని విసిరి కొట్టమని చెప్పిన నారా లోకేష్ మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత అదే వ్యవస్థతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అలాగే మంత్రి లోకేష్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభించారు. వెంటనే ఈ ప్రక్రియను ఆపివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని ఈ రెండు అంశాలపై రాష్ట్రస్థాయి నాయకులకు అధికారులకు విచారణ జరిపి విద్యుత్ చార్జీలు మరియు స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని జిల్లా యువజన కాంగ్రెస్, నందిగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. విద్యుత్ ధరలు తగ్గింతవరకు మా యొక్క పోరాటం కొనసాగుతుందని అన్నారు అనంతరం ఎలక్ట్రికల్ ఇంజనీర్ అధికారికి విద్యుత్




ధరలపై త్వరగా చర్యలు తీసుకోవాలని రిప్రజెంటేషన్ అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి, అబ్దుల్ అన్సారి, కంచికచర్ల వీరులపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొరరు రవిబాబు, తోట గోపాలరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సూదుల పూర్ణ, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలసిట్టి సత్యనారాయణ, జులేహా జాన్ ముకెల్, పృథ్వి, బ్రహ్మం శివ రామకృష్ణ యశ్వంత్, నందిగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ చైర్ పర్సన్ ఉప్పల హరికపై దాడిని ఖండించిన జిల్లా ఉపాధ్యక్షురాలు వై నైరుతి రెడ్డి

**గుంతకల్లు జులై 14 (ప్రజా జ్యోతి):** జడ్పీ చైర్ పర్సన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ మహిళ నాయకురాలు ఉప్పల హారిక పై టిడిపి నాయకులు దాడి చేయడం హేమమైన చర్య అని వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షురాలు వై నైరుతి రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ఆటవిక పాలన కొనసాగుతుం దని చెప్పడానికి ఇది నిదర్శనం అని, టిడిపి,జనసేన నాయకు లు కర్రలు,రాళ్లతో కార్ పై పగలగొట్టారని తన దారిలో తాను వెలుతుంటే బీసీ మహిళ అని



చూడకుండా నోటితో చెప్పలేని పదజాలంతో దూషించారన్నారు. టిడిపి పార్టీ బీసీలది అని చెప్పుకునే చంద్రబాబు నాయుడు ఒక జిల్లా ప్రథమ పౌరురాలు అయినా బీసీ మహిళ మీద దాడి చేయడం కనపడడం లేదా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయకుండా ప్రజలను డైవర్ట్ చేయడానికి ఇలాంటి రాజకీయం చేస్తున్నారని, రాష్ట్రంలో రెడ్ బుక్కు రాజ్యాంగం పేరుతో వైయస్సా ర్ పార్టీ నాయకులను మహిళలపై రోజురోజుకు దాడులు ఎక్కువయ్యాయని విమర్శించారు.

## ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలిసామంటూ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



**గుంతకల్లు జూలై 14 (ప్రజా జ్యోతి):** ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలిసాము చదువులమ్మ చెట్టు నీడలో అంటూ గుంతకల్లు లోని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాల 1999-2000 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. వివిధ ప్రాంతాలలో స్థిరపడిన వారంతా ఒకేచోటకు చేరుకుని ఆప్యాయంగా పలకరించుకు న్నారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని నిక్ నేమ్ లతో పిలుచుకుంటూ తీపి జ్ఞాపకాల ను గుర్తు చేసుకున్నారు. 25 సంవత్సరాలు క్రితం విద్యార్థు లకు చదువు చెప్పిన అప్పటి గురువులు రిటైర్డ్ హెడ్మాస్టర్లు చంద్రశేఖర్ రెడ్డి, తిమ్మారెడ్డి, చంద్రశేఖర్ నాయుడు, నారాయణస్వామి,సూర్యం, రిటైర్డ్ ఉపాధ్యాయు లు మస్తానప్ప,వీరభద్ర గౌడ్, రామాంజనేయులు,పిడి నాగరాజు తదితర ఉపాధ్యా యులను శాలవాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.పూర్వ విద్యార్థులు తిమ్మప్ప, వన్నూరప్ప,అశోక్, రాజు తదితరులు పాల్గొన్నారు.


## ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన ఆర్థిక హామీలను వెంటనే అమలు చేయాలి

**స్టేట్ టీచర్స్ యూనియన్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు వేముల భిక్షమయ్య**



**కంచికచర్ల, జూలై 14 ప్రజాజ్యోతి)** రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం కంచికచర్ల మండల శాఖ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సోమవారం గొట్టిముక్కల, కంచికచర్ల, పరిటాల, కొత్తపేట, గని ఆత్కూరు, చెవిటికల్లు, బత్తినపాడు మొగులూరు గ్రామాలలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వేముల బిక్షమయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఉద్యోగ , ఉపాధ్యాయులకు ఇచ్చిన ఆర్థిక సంబంధమైన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేసినారు. 2025 జులై వరకు పెండింగ్లో ఉన్న నాలుగు డి.ఏ.లను త్వరితగతిని చెల్లించాలని కోరారు.పెండింగ్ లో ఉన్న 11 పిఆర్సీ బకాయిలను చెల్లించి, 12వ పి.ఆర్.సి.ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2022 నుండి పెండింగ్లో ఉన్న లీవ్ ఏన్ క్యాష్ మెంట్ సంబంధించిన మొత్తాలను వెంటనే చెల్లించాలని నిరసన రూపంలో డిమాండ్ చేశారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు నంద్రు సురేష్ బాబు,జిల్లా ఉపాధ్యక్షులు శేషం గోపాలరావు, జిల్లా మైనారిటీ కన్వీనర్ షేక్. ఇస్మాయిల్, మాజీ రాష్ట్ర కార్యదర్శి విక్టర్ నగేష్ , రాష్ట్ర కౌన్సిలర్ అంజిరెడ్డి, మండల నాయకులు శేషం.వెంకట్రావు, బుచ్చిబాబు, మందా సుధాకర్, జయపాల్, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**బద్వేల్ జూలై 14 (ప్రజా జ్యోతి న్యూస్)** రాష్ట్రంలో మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ కార్మికులు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం తెలుసుకొని వారిని ఆదుకోవాలని కోరుతూ ఈరోజు మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏఐటియుసి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు వి వీరశేఖర్ సిపిఐ బద్వేల్ పట్టణ కార్యదర్శి పి బాలు మాట్లాడుతూ రాష్ట్రంలో మున్సిపాలిటీలో పనిచేస్తున్నటువంటి కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని జీవో నెంబర్ 36 ప్రకారం వేతనం వాటర్ సెక్షన్ లైటింగ్ సెక్షన్ ఆఫీస్ స్టాఫ్ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు ఈ జీవో 36 వర్తింపచేయాలని వారు డిమాండ్ చేశారు, నిత్యవసర వస్తువుల ధరలు చూస్తే ఆకాశానికి మండిపోతున్న పరిస్థితి ఈరోజు కార్మికులకి చాలీచాలని వేతనాలు ప్రభుత్వం ఏదైతే ఎలక్షన్స్కు ముందు ఇచ్చిన హామీ ఏదైతే ఉందో ఆ హామీలను నిలబెట్టుకోవాలని కనీస వేతనం 35 వేల రూపాయలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బద్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్, సిపిఐ బద్వేల్ పట్టణ సహాయ కార్యదర్శి పొంగూరు నాగరాజు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి కార్మికులు గురయ్యా, శ్రీనివాసరాజు, ప్రసాద్, శ్రీనివాసులు, దేవా, రాఖీ, నరసయ్య, నరసింహులు తదితర కార్మికులు పాల్గొన్నారు.

# పేదల తలరాతను మారుస్తున్న ఘనత చంద్రబాబుదే

**మంత్రి నిమ్మల సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం**
**ఆర్థిక లోటున్న అభివృద్ధి, సంక్షేమం ఆగదు**
**54 మందికి రూ. 50 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన మంత్రి నిమ్మల**





**ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్)న్యూస్, పాలకొల్లు,జులై -14** : అనారోగ్య సమస్యలతో అప్పుల పాలవుతున్న బాధితులను మానవత్వంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య ఖర్చులు తిరిగి తిరిగి చెల్లించి పేదల తలరాతను మారుస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు కార్యాలయంలో నియోజకవర్గంలో 54 మందికి ముఖ్యమంత్రి సహాయనిధిగా 50 లక్షల రూపాయల చెక్కులను కూటమి నాయకులతో కలిసి ఆయన సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని స్పష్టం చేశారుకూటమి ప్రభుత్వం మానవత్వంతో పని చేస్తుందని పేదలు వైద్యం కోసం చేసిన అప్పుల ఇబ్బందులు లేకుండా ఉండకూడదనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి సహాయ నిధిని అందిస్తుందన్నారు. పాలకొల్లు నియోజకవర్గం లో వారం వారం అరకోటికి పైగా అందిస్తున్నట్లు చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో అరాకోరా మాత్రమే అందజేసే వారిని నేడు దర్గా చేసుకున్న ప్రతి ఒక్కరికి అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం నుంచి వైద్య సాయం పొందిన ప్రతి ఒక్కరూ తమకు జరిగిన ఉపకారాన్ని ప్రతి ఒక్కరికి తెలియజేసేలా ప్రచారం చేయాలన్నారు. ఆర్థిక పరిస్థితి బాగో లేకపోయినా సూపర్ సిక్స్ హామీలన్నిటిని నెరవేర్చుమన్నారు. పనిచేసే ప్రభుత్వాన్ని ఎప్పుడు మర్చిపోకూడదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి పెచ్చెట్టి బాబు, పట్టణ అధ్యక్షుడు జీవీ,పొట్నూరు శ్రీనివాస్, మండాది అవినాష్, జగ్రత్ రాంబాబు, మల్లంపల్లి పకీర్ బాబు, త్సవటపల్లి నాగబాబు, కోడి విజయభాస్కర్, పాముల రజిని, పీతల శ్రీనివాస్ అయ్యప్పనాయుడు, ఇంటి శ్రీరాములు, గొట్టుముక్కల సూర్యనారాయణరాజు, మామిడి శెట్టి పెద్దిరాజు బోనం నాని, తదితరులు పాల్గొన్నారు

# మాజీ సైనికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తా






**అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హామీ**
**నగరంలో జరిగిన మాజీ సైనికుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న దగ్గుపాటి**
**ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో మాజీ సైనిక సంక్షేమ సంఘానికి లక్ష రూపాయలు విరాళాలు అందించిన టిడిపి నేత గడ్డం సుబ్రహ్మణ్యం**

**గుంతకల్లు ప్రతినిధి జులై 14 (ప్రజా జ్యోతి):** మాజీ సైనికుల సమస్యలను పరిష్కరించేందు కు తనవంతుగా కృషి చేస్తాన ని అనంతపురం నియోజకవర్గ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం సుబ్రహ్మణ్యం నివాసంలో మాజీ సైనికుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. మాజీ సైనికల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు షేకన్నా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సమావేశంలో మాజీ సైనికులు కొన్ని సమస్యలను ఎమ్మెల్యే దగ్గుపాటి దృష్టికి తీసుకొచ్చా రు. ఇళ్ల స్థలాలు,మాజీ సైనికుల సంక్షేమం కోసం ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామ ని ప్రభుత్వం గతంలోని నిర్ణయం తీసుకుందని.. కానీ అది ఇప్పటికీ అమలు కాలేదన్నారు. భూ సమస్యలు, వ్యక్తిగత,గన్ లైసెన్స్ సమస్య లు, నూతనంగా రిటైర్డ్ అయిన సైనికుల కోసం భూ కేటాయిం పుల సమస్యల గురించి తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ మాజీ సైనికుల సమస్యలు పరిష్కరించడంలో ముందుంటానని తెలిపారు. రాష్ట్రస్థాయిలో తీసుకోవాల్సిన నిర్ణయాలు గురించి మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లి అమలయ్యే విధంగా చూస్తాన ని హామీ ఇచ్చారు.నియోజక వర్గ స్థాయిలో జరగాల్సిన వాటి గురించి కచ్చితంగా అధికారులతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామన్నా రు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం సుబ్రహ్మణ్యం అనంతపురం జిల్లా మాజీ సంక్షేమ సంఘానికి లక్ష రూపాయలు చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగవరం రవి, మాజీ సైనిక సంక్షేమ సంఘం నాయకుడు వీకే రంగారెడ్డి, రాష్ట్ర అధ్యక్షు డు శంకర్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీ నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమా మహేశ్వర రావు, కోశాధికారి తిమ్మారెడ్డి, మహమ్మద్ ఈర్షద్, శివ శంకర్, బాల నాగప్ప తో పాటు అనేక మంది మాజీ సైనికులు పాల్గొన్నారు.

# ఐటిసి పొగాకు కంపెనీ యాజమాన్యమే మాకు అండ రైతన్నలు.



**కలసపాడ ప్రజా జ్యోతి (జులై 14)** కలసపాడు మండలంలోని పొగాకు సాగు చేసే రైతులు మంచి కంపెనీలను గుర్తించి ఆ కంపెనీ పై నమ్మకం ఉంటే ఆసక్తి కలిగిన కొంతమంది రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించి కంపెనీ ద్వారా రైతు అభివృద్ధికి కృషి చేసే కంపెనీలు గుర్తించి వారి ద్వారా పొగాకు నాటడం జరుగుతుంది. మండలంలో గత సంవత్సరం కూడా ఐటీసీ కంపెనీ పొగాకు నాటడానికి రైతులకు అందుబాటులో ఉండి రైతులకు సహకరిస్తూ పంట వేసినప్పటినుండి పూర్తి వరకు జాగ్రత్తలు తీసుకునేందుకు ఐటిసి కంపెనీ యాజమాన్యం రైతుల సదా భిప్రాయంతో ప్రతి రైతును చైతన్యపరిచి లాభనష్టాల గురించి తెలియజేసి కంపెనీ విధానాన్ని గతంలో చేపట్టిన పొగాకు రైతులు ఆర్థికంగా నిలిచిన రైతులను విచారించుకొని మా కంపెనీ ద్వారా అధిక లాభాలు పొందాలని రైతులకు తెలియజేయడంతో పొగాకు దిగుబడిలో ఐటిసి కంపెనీ మండలంలోని ఎగువ తంబళ్లపల్లె గ్రామంలో గతంలో ఐటిసి కంపెనీ ద్వారా లాభాలు పొందినందున రైతులు ఎంతో లాభాలు పొందిన వారుగా ఉన్నామ ని, ఐ. టి. సి. పొగాకు కంపెనీ పై ఎగువ తంబళ్లపల్లె రైతులు ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది పలువురు రైతులు ఐటిసి కంపెనీ పట్ల సదాభిప్రాయాన్ని తెలియజేయడంతో వాన కారుకు మాత్రమే రైతులలో పొగాకు సాగుపై ఆసక్తి కలిగి ఉన్నారని స్థానిక ప్రజలు రైతులు ఐటీసీ కంపెనీ యాజమాన్యం పట్ల సదాభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రైతు వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఐటీసీ కంపెనీ పొగాకు యాజమాన్యం ఏడకారు నాటవద్దని రైతులకు తెలియజేశారు కానీ మేము అందరం రైతుల0 కలిసి గతంలో లాభాల బాటలో ఐటిసి కంపెనీ పొగాకు వచ్చింది కాబట్టి మరలా నాటడం జరిగింది కాదంటే కొన్ని మీడియా వాళ్ళు ఐటీసీ కంపెనీ మీద లేనిపోని వి చేయడం జరిగింది. క్షమించాలని వారు అన్నారు కావున మా రైతన్నలు కలిసి మొత్తం ఐటీసీ కంపెనీ మీదనే ఆధారపడినాము అని రైతులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అంకిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి సింగరయ్య సింగర్ రెడ్డి అంబటి అంకిరెడ్డి పెద్ద మాబు శ్రీనివాసులు రెడ్డి ఎగువ తంబళ్లపల్లె రైతులు పాల్గొన్నారు.

# ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం:

ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం





**గుంతకల్లు జులై 14 (ప్రజా జ్యోతి):** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సూపరిపాలన తొలి అడుగులో భాగంగా సోమవారం గుంతకల్లు పట్టణములో కసాపురం రోడ్డు 2 వార్డు సంజీవ్ నగర్ లో శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం,మరియు గుంతకల్లు మండల ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి, 2 వార్డ్ కౌన్సిలర్. ఎస్.కే.మెహ్రూనిసా బేగం,పి ఎస్. మస్తాన్ వార్డ్ ఇంచార్జ్ సాయి, గుంతకల్లు పట్టణ అధ్యక్షుడు గుణశేఖర్, గుంతకల్లు పట్టణ సెక్రెటరీ పజుల్లో రహమాన్ సూపర్ పాలన తొలి అడుగు లో భాగంగా డోర్ టు డోర్ తిరిగి కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత అవ్వ తాతల పెన్షన్ 3000 నుంచి 4000 రూపాయలకు పెంచా రు.అలాగే సంవత్సరాని కి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందించారు. తల్లికి వందనంలో భాగంగా ఇంటిలో ఎంతమంది ఉంటే అంతమంది పిల్లలకు తల్లికి వందనం పథకం అందించడం జరిగినది. అలాగే వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాబోయే రోజులలో అనేక పథకాలను ప్రవేశపెడు తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తెలుగుదేశం కుటుంబ సభ్యులు

## సయాటిక్ పెయిన్ తో భాదపడుతున్న సాయి బాబు నాయుడిని పరామర్శించిన పోస్టల్ సూపరిడెంట్



**జి సిగడాం , ప్రజా జ్యోతి న్యూస్:** జి సిగడాం మండలం పెంట గ్రామం లో ఇటీవల సాయటిక బ్యాక్ పెయిన్ తో ఇబ్బంది పడుతున్న రాష్ట్ర తూర్పు కాపు వర్కింగ్ ప్రెసిడెంట్ మక్కా. సాయిబాబు నాయుడు ని పోస్టల్ సూపర్ ఎండెంట్ జనపాల. ప్రసాద్ బాబు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్ వలస. మాజీ సర్పంచ్ అప్పన్న, తెలుగు దేశం నాయకులు మూండేటి చిరంజీవి, కె సత్యం ,పాత్రికేయ లు ఉరిటి జగదీష్ , జి సూర్యనారాయణ ,సంగం నాయుడు ,నీలకంఠం తదితరులు ఉన్నారు.

## బొర్రా పంచాయతీ పార్టీ అధ్యక్షుడిగా ప్రసన్న కుమార్ ఏకగ్రీవ ఎన్నిక.



**అనంతగిరి మండలం జూలై 14. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** బొర్రా గ్రామపంచాయతీ కేంద్రం వద్ద సోమవారం నాడు అనంతగిరి మండలం తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్ బుజ్జి ఆధ్వర్యంలో పంచాయతీ కమిటీఎన్నిక నిర్వహించగా కమిటీ అధ్యక్షుడిగా ప్రసన్నకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అబ్జర్వర్ నాయకులు కార్యకర్తల సమక్షంలో ప్రకటించారు. అధ్యక్షుడుతోసహా 10.మంది సభ్యులు ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు. ప్రధాన కార్యదర్శి భీమరాజు. మండల క్లస్టర్ ఇంచార్జి పాంగిసందీప్ క్లస్టర్ ఇంచార్జ్ బిడ్డ మహేష్. మండల కోఆర్డినేటర్లు నానాజీ చిట్టిబాబు.శంకర్రావు. పాడి నాగేశ్వరరావు.నియర్ నాయకుడు రంజిత్.రఫీతదితరులు పాల్గొన్నారు.

## చీరాల చీరలకు జాతీయ గౌరవం

**ఢిల్లీలో ఓ,డి,ఓ,పి అవార్డు అందుకున్న బాపట్ల కలెక్టర్**
**అవార్డుతో న్యూఢిల్లీలో మెరిసిన కుప్పడం సిల్క్**
**జాతీయ స్థాయిలో ప్రచారం ద్వారా కొత్త మార్కెట్లు**
**రాష్ట్రానికి చేనేత రంగంలో పెట్టుబడులకు దారితీసే అవకాశం**
**యువతకు ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాలు**
**ఓ.డి,ఓ.పి, పథకం ద్వారా మరిన్ని చేనేత వృత్తుల ప్రోత్సాహం**

**బాపట్ల జిల్లా** చీరాల కుప్పడం సిల్క్ చీరలు ఒక జిల్లా – ఒక ఉత్పత్తి (ఓడి ఓపి) అవార్డులో జాతీయస్థాయిలో మొదటి స్థానం దక్కించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచాయి. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ నిర్వహించిన ఈ అవార్డుల కార్యక్రమం న్యూఢిల్లీలోని భారత్ మండపంలో వైభవంగా జరిగింది.జిల్లా తరఫున ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని బాపట్ల కలెక్టర్ జె. వెంకట మురళి స్వీకరించారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్, రాష్ట్ర జౌళిశాఖ మంత్రి సవిత ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓ,డి,ఓ,పి అవార్డు ద్వారా చీరాల చేనేత కళకు బ్రాండ్ విలువ లభించింది. స్థానిక కళాకారుల సమిష్టి కృషికి ఇది ప్రతిఫలంగా భావించాలి,అని కలెక్టర్ వెంకట మురళి తెలిపారు .ఇది మన జిల్లాకు గౌరవమే కాదు, రాష్ట్రానికి చేనేతలో కొత్త దిక్సూచి, అని చెప్పారు,కళలో చీరాల కుప్పడం చీరలు దేశం దృష్టిని మన జిల్లా ప్రత్యేకంగా నిలబెట్టిందని కలెక్టర్ పేర్కొన్నారు.చేతితో నేయబడే నాణ్యమైన నూలుపని,సంప్రదాయానికి లోనవకుండా ఆధునిక డిజైన్లు,ఆకర్షణీయ రంగుల మేళవింపు సౌకర్యవంతమైన ధరకే అందుబాటులో ఉండటం,ఇవి చీరాలను జాతీయ స్థాయిలో ప్రత్యేకంగా నిలబెట్టిన అంశాలని కలెక్టర్ తెలియజేశారు చీరాల ప్రాంతంలోని చేనేత కళాకారులు స్పందిస్తూ,ఇది మా జీవితంలో గొప్ప రోజు. నేడు మా చేతిలోంచి పుట్టిన కళ ప్రపంచం దృష్టిని ఆకర్షించింది.ఈ గుర్తింపుతో మా చీరలకు మరింత మార్కెట్ లభిస్తుందనే నమ్మకం కలిగింది.చీరాల చీరల వైభవం ఇప్పుడు దేశ గౌరవం,ఈ అవార్డు కేవలం ఘనత కాదు,ఇది ఆంధ్రప్రదేశ్ చేనేత రంగానికి కొత్త దిక్కు. ఒక జిల్లా ఒక ఉత్పత్తి ఢిల్లీ వేదికగా చీరాల సిల్క్ చీరలు నేడు దేశాన్ని పలకరించాయి.ఇది మాకు జీవితంలో మర్చిపోలేని గౌరవం అని నేత కార్మికులు సంతోషం వ్యక్తం చేశారు

## టోకూరు పంచాయతీ పార్టీ అధ్యక్షుడిగా కొర్ర సోములుఏకగ్రీవ ఎన్నిక.



**అనంతగిరి మండలం జూలై 14. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** టొకూరు గ్రామ పంచాయతీ కేంద్రం వద్ద సోమవారం నాడు అనంతగిరి మండలం తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్ బుజ్జి ఆధ్వర్యంలో పంచాయతీ కమిటీఎన్నిక నిర్వహించగా కమిటీ అధ్యక్షుడిగా కోర్ర సోములుఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అబ్జర్వర్ నాయకులు. కార్యకర్తలసమక్షంలో ప్రకటించారు. అధ్యక్షుడుతోసహా 10.మంది సభ్యులు ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు. ప్రధాన కార్యదర్శి భీమరాజు. మండల క్లస్టర్ ఇంచార్జి పాంగిసందీప్ క్లస్టర్ ఇంచార్జ్ బిడ్డ మహేష్. మండల కోఆర్డినేటర్లు నానాజీ చిట్టిబాబు.శంకర్రావు. పాడి నాగేశ్వరరావు.నియర్ నాయకులు రంజిత్. దోన్ను.చందర్రావు ఆనంద్ బుజ్జి బాబు.కృష్ణ దయానిధి. బూర్జలక్ష్మి తదితరులుపాల్గొన్నారు.

## " 22న డిఈఎఫ్ ఆవిర్భావ దినోత్సవ సభ ను జయప్రదం చేసుకుందాము... మన ఆత్మగౌరవాన్ని చాటుకుందాం.!

రాష్ట్ర డిఈఎఫ్ అధ్యక్షులు బి సి నాగరాజు.




**( ప్రజా జ్యోతి రిపోర్టర్)జులై 14** కర్నూలు పట్టణంలోని డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కాలేజీ మైదానంలో అవుట్ డోర్ ఆఫీసు లో రాష్ట్ర "దివ్యాంగుల సాధికారత ఫోరం"(డిఈఎఫ్) రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది, తరువాత రాష్ట్ర అధ్యక్షులు బి సి నాగరాజు పత్రికా ముఖంగా మాట్లాడుతూ ఈ నెల మంగళవారం 22వ తేదీన దివ్యాంగుల ఆత్మగౌరవాన్ని చాటిచెప్పేలా, సాధికారతే లక్ష్యంగా "శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపం" లో జరగబోయే "దివ్యాంగుల సాధికారత ఫోరం" (డిఈఎఫ్) ఆవిర్భావ దినోత్సవ సభ కు సంబంధించిన వాల్ పోస్టర్లు ను ఆవిష్కరించడం జరిగిందని, ఈ కార్యక్రమానికి ఉన్నతాధికారులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, పార్టీల నాయకులు పాల్గొంటున్నారని మరియు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ దివ్యాంగుల సంక్షేమ సేవా సంఘాల ముఖ్య నాయకులు అలాగే జిల్లాలోని అందరూ దివ్యాంగులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని తెలిపారు. కావున ఈ మీటింగ్ కు ప్రతి ఒక్క దివ్యాంగులు తప్పకుండా హాజరు కావాలని ఈ మీటింగ్ ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు ఎం. శివశంకర్, కె. ఈరన్న, ఉపాధ్యక్షులు కమతం వెంకటేశ్, సలహాదారులు రామాంజనేయులు, ఆర్గనైజర్స్ వాసు బాబు, బాలకుళ్ళాయమ్మ, వెంకటేశ్వర్లు, ఎంప్లాయీస్ యూనియన్ సెక్రటరీ క్రిష్ణుడు తదితరులు పాల్గొన్నారు

# సీనియర్ జర్నలిస్ట్ వీరా సత్యం కన్నుమూత.

నివాళులు అర్పించిన మంత్రి నిమ్మల రామానాయుడు,



**పాలకొల్లు.ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టిరామం. జూలై 14** పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన సీనియర్ జర్నలిస్టు వీరా సత్యం (95) సోమవారం ఉదయం వయోభారంతో పాలకొల్లు నాగరాజు పేటలోని ఆయన నివాసం లో కన్నుమూశారు. వీరా సత్యం మృతి వార్త తెలియగానే పాలకొల్లు ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులందరూ వీరా సత్యం ఇంటికి చేరుకొని సత్యం మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమాచారం తెలుసుకున్న మంత్రి నిమ్మల రామానాయుడు వీరా సత్యం భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. వీరా కుటుంబ సభ్యులకు తమ సంతాపాన్ని తెలిపారు. పాత్రికేయునిగా వీరా ఎన్నో సేవలను అందించారని మంత్రి పేర్కొన్నారు, జిల్లా జర్నలిస్ట్ యూనియన్ నాయకులకు జిల్లాలోని జర్నలిస్టులకు చిర పరిచితులు అయిన వీరా సత్యం ను పాలకొల్లులోని జర్నలిస్టులందరూ ముద్దుగా వీరా బాబాయ్ అని పిలిచేవారు. వీరా జర్నలిస్టులను అందర్నీ ఎంతో ఆప్యాయతగా అబ్బాయి అని పిలిచేవారు. కళాభిరుచి కలిగిన వీరా సత్యం సినిమాలకు సౌండ్ లేకుండా మూకీ చిత్రాలుగా విడుదలైన రోజుల్లో తెరమీద సినిమా జరుగుతుంటే సినిమా కథను సంభాషణలను తెర ముందు నుండి తన మధురమైన, గంబీరమైన గాత్రం తో చెప్పేవారు. పాలకొల్లు భీమవరం పరిసర ప్రాంతాలలో ఎక్కడ పరిషత్ నాటకాల ప్రదర్శనలు జరిగినా హాజరయ్యేవారు. జర్నలిస్టుగా జీవితం కొనసాగించిన వీరా సత్యం ఒక కుమారుడు, భార్య మరణించగా, ఇద్దరు కొడుకులు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు కుమారుడు భార్య మరణంతో ఆయన చాలా మానసిక వేదనకు లోనయ్యారు. ఆయన మనవడు గత ఏడాది అమెరికా వెళ్లి చదువుకుంటూ పెట్రోల్ బంకు వద్ద పార్ట్ టైం ఉద్యోగం చేస్తుండగా అక్కడ జరిగిన దుండగుల కాల్పులకు అకారణంగా బలైపోయాడు . మనవడి మరణం వీరా సత్యం ను క్రుంగతీసింది. తన ఇంట్లో జరిగిన వరుస విషాద సంఘటనలతో మానసిక బాధతో ఇంటిపట్టునే ఉంటూ కన్నుమూశారు. పాలకొల్లు ప్రెస్ క్లబ్ కార్యవర్గం సభ్యులు ముత్యాల శ్రీనివాస్ విన్నకోట రమణ కాగిత సూర్యనారాయణ ఎం.ఎన్.వి సాంబశివరావు మండెల అప్పలరాజు తదితరులు వీరా సత్యం కు నివాళులర్పించిన వారిలో ఉన్నారు

# మమ్మల్ని కొంచెం పట్టించుకొండి మహాప్రభు..





అంటున్న న్యూ కాలనీ బాధితులు..

**శృంగవరపుకోట, ప్రజా జ్యోతి రిపోర్టర్ సురేంద్ర.** పుణ్యగిరి న్యూ కాలనీలో విపరీతమైన బురద పరిస్థితుల కారణంగా నివాసితులు గంభీరమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రోడ్లు పూర్తిగా బురదతో నిండిపోయి, పాదచారులు మరియు వాహనాలు ప్రయాణించడం అసాధ్యమైంది. ఈ పరిస్థితిని తట్టుకోలేక స్థానికులు తీవ్ర కష్టాలను అనుభవిస్తున్నారు. సిపిఎం మండల కమిటీ నాయకుడు చెలికాని ముత్యాలు ఈ సమస్యపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బురదను తొలగించి, రోడ్లను వేగంగా మరమ్మతు చేయాలని ఆయన కోరారు.నీటి పారుదల వ్యవస్థ మరియు డ్రైనేజీ సౌకర్యాలను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని, నివాసితుల కష్టాలను తగ్గించాలని కోరారు. కాలనీలోని పిల్లలు, ముసలివారు మరియు రోజువారీ కార్మికులు ప్రత్యేకంగా బాధపడుతున్నారు. ఆరోగ్య సమస్యలు, ప్రయాణంలో గాయాలు మరియు ఆర్థిక నష్టాలు ఎదురవుతున్నాయి. సిపిఎం నాయకులు ఈ విషయాన్ని జిల్లా ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, తక్షణ పరిష్కారం కోసం ఒత్తిడి చేస్తున్నారు. నివాసితులు కూడా ప్రదర్శనలు మరియు పిటిషన్ల ద్వారా తమ ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు.

# రాష్ట్రంలో లేదు చేనేతలకు సాయం

కుటమి ప్రభుత్వంలో చేనేతలకు మొండిచేయి
జగనన్న ప్రభుత్వంలో చేనేతలకు చేయూతలకు పెద్ద పీట
వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార
ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్



**అన్నమయ్య జిల్లా ప్రజాజ్యోతి జూలై 14ం** అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ గారిని కలిసి చేనేత కార్మిక నాయకులు చేనేత సమస్యలపై మెమరాండం అందించడం జరిగినది. అలాగే చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పవన్ కుమార్ రెడ్డి గారీని కూడా కలిసి వారికి కూడా మెమొరండం అందించడం జరిగినది. చేనేత నాయకులు తో కలిసి చేనేత జిల్లా అధ్యక్షులు శీలం రమేష్. చేనేత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడం నాగభూషణం. తో కలిసి. వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్. జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేందర్ గారికి వివరిస్తూ. కూటమి ప్రభుత్వం అధికారంలో రావడానికి చేనేతలపై వరాలు జల్లు కురిపించి ఓట్లు దండుకొని 14 నెలలు గడిచిన ఇంతవరకు చింతాకంతా సాయం చేయని కూటమి ప్రభుత్వం చేనేతలకు 100 యూనిట్లు ఉచిత విద్యుత్ చెప్పారు 100 యూనిట్లు కరెంటు బిల్లు రాగానే పూర్తి డబ్బులు కట్టించుకుంటున్నారు 99 యూనిట్లకే పరిమితం చేశారు కూటమిలో చేనేతలకు పెద్ద మోసం జగనన్న ప్రభుత్వంలో చేనేతలకు ఏడాదికి 24 వేల రూపాయలు ఇస్తా ఉన్నారు అలాగే 24 వేల రూపాయలు ఇస్తూ 100 యూనిట్లు కరెంటు ఇస్తారేమో అని చేనేతలు మోసపోయి ఓటు వేసినందుకు ఈరోజుకు ఏడాదికి 24 వేల రూపాయలు మోసపోయారు 99 యూనిట్లు కేవలం నెలకోయ 500 రూపాయలు అవుతుంది ఆ విధంగా ఏడాదికి 12,000 అవుతుంది మిగతా 12 వేల రూపాయలు మోసపోయారు కూటమి ప్రభుత్వం చేనేతలకు సాయం చేయకపోయేగా ముందు ప్రభుత్వంలో ఇస్తున్న దాన్ని కోత పెట్టి ఈరోజు చేనేతల కడుపు కొట్టారు అయ్యా కూటమి నాయకులారా చేనేతల కష్టాలు తెలుసుకొని చేనేతలకు మరింత చేయూత నివ్వాలని చెబుతున్నాము ఏడాదికి 30 వేల రూపాయలు ఇచ్చి అలాగే చేనేతలపై జిఎస్టి పూర్తిగా రద్దు చేయాలి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందించాలి. 45 ఏళ్లకే పింఛన్ ఇచ్చి. ఆరోగ్యశ్రీ బీమా కల్పించి. ఎప్పుడు అమలు పరుస్తారు. ముద్రా రుణాలు బ్యాంకు లింకు చేయకన్నా డైరెక్ట్ గా చేనేత కార్మికుని అందించాలి అలాగే మరో 5 లక్షలు వరకు జీరో వడ్డీతో రుణాలు అందించాలి. పతి గవర్నమెంట్ ఉద్యోగి ప్రైవేటు ఉద్యోగస్తులు అందరూ చేనేత వస్త్రాలను ధరించాలి. అలాగే గవర్నమెంట్ స్కూల్లో ఇస్తున్న స్కూల్ యూనిఫాం చేనేత వస్త్రాలతోనే తయారు చేసిన వస్త్రాలు అందించాలి. ఎలక్ట్రానిక్ జాకార్డులో అందించాలి. చేనేతలకు గృహాలు మంజూరు చేయాలి. రాష్ట్ర ఆప్కో చైర్మన్ డైరెక్టర్లను త్వరగా భర్తీ చేయాలి. కూటమి ప్రభుత్వం చేనేతలకు సాయం అందించి ఆదుకోవాలి చేనేతలు ప్రభుత్వ సహాయం అందక అప్పులు చేసి తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు ఇవన్నీ కూడా కూటమి ప్రభుత్వం గమనించి ప్రభుత్వ సాయం అందించి చేనేత వృత్తులను ప్రోత్సహించాలి అని చేనేత నాయకులు కోరడమైనది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు తబ్బాళ్ళపల్లి నియోజకవర్గ చేనేత అధ్యక్షులు జి వెంకటేశ్వర్ రెడ్డి. చేనేత నాయకులు అనంత మునిశేఖర్. వీరబల్లి మండలం చేనేత అధ్యక్షులు మోడం మదనమోహన్. గుండ్లపల్లి శ్రీనివాసులు.సిబ్యాల బాలాజీ. పురం శివయ్య. పలువురు చేనేత నాయకులు పాల్గొన్నారు...

# గ్రంథ పఠనం విజ్ఞాన దాయకం.

మహా రుద్రయాగానికి ముఖ్య అతిథిగా హాజరైన
రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ.

**పోడూరు / ఆచంట, జులై 14,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**గ్రంథ పఠనం విజ్ఞాన దాయకం అని రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ అన్నారు. జరుగుతున్న మహా రుద్రయాగానికి సోమవారం ఆయన కుంభంతో ఆయనకు ఘన స్వాగతం పలికి యాగశాలకు తీసుకువెళ్ళారు. పాక సత్యనారాయణ కాసేపు అక్కడ సమయాన్ని గడిపిన తదనంతరం వేదిక వద్దకు చేరుకున్నారు. పండితులు వేద ఆశీర్వచనం చేసారు.తర్వాత ప్రముఖ రచయిత ఎం ఆర్ వి సత్యనారాయణ మూర్తి, రచించిన " తుమ్మెదా ఓ తుమ్మెదా" కథల పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'గ్రంథ పఠనం విజ్ఞాన దాయకమని, మానసిక ఒత్తిడిని తగ్గిస్తుందని అన్నారు. అనేక పుస్తకాలు రాసిన రచయిత ఎమ్మార్వీ ని, ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు ఉప్పలపాటి సురేష్ బాబు, స్థానిక తెలుగు దేశం పార్టీ, భారతీయ జనతా పార్టీ,నాయకులు,పలువురు గ్రామ



ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## సంఘాల గ్రామంలో వైసిపిని వీడి, టిడిపిలోకి చేరిక





**గుంతకల్లు జులై 14 (ప్రజా జ్యోతి):** సుపరిపాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా సోమవారం గుంతకల్లు మండలం సంఘాల గ్రామ పర్యటిస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలో సంఘాల గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు ఉద్యాల అంజన్ రెడ్డి,మల్లికార్జున రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి,తిరుపతి వెంకట శివ రెడ్డి,జస్వంత్ రెడ్డి, కుమ్మర రమేష్,కుమ్మర ఆది మరికొన్ని కుటుంబాలు వైసిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీ లో చేరారు.వారిని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి తెలుగు దేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో కి వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధికి,అమలు చేస్తున్న సంక్షేమాలను ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుంతకల్లు మండల బుగ్గ సంఘాల గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం..

సాయిరాజ్ పోలవరం తాసిల్దార్..



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జులై 14 :** పోలవరం మండలం స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో వివిధ పార్టీల రాజకీయ నాయకులతో పోలింగ్ స్టేషన్ రేషనే లైజేషన్ పై సమావేశం నిర్వహించినట్లు పోలవరం తాసిల్దార్ సాయిరాజ్, తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ మండలంలో మండలంలో 40 పోలింగ్ కేంద్రాలలో పన్నెండు వందల వందల కంటే ఎక్కువ ఓటర్లు గల పోలింగ్ కేంద్రాలు నాలుగు ఉన్నాయని అన్నారు. ఎల్ఎన్ డి పేటలో ఉన్న రెండు పోలింగ్ కేంద్రాలు 254,255, పోలవరం పోలింగ్ స్టేషన్ లో 262, కొత్త పట్టిసీమ పోలింగ్ స్టేషన్275 కేంద్రాలుగా గుర్తించినట్లు తెలిపారు. ప్రతి ఒక్క పోలింగ్ కేంద్రంలో రోడ్ కింద విడదీసి ఆగ్జలరి కేంద్రంగా పక్క రూములను పోలింగ్ కేంద్రాలుగా నిర్వహించుటకు అనుకూలకంగా, కనీస సదుపాయాలు కలవని ప్రతిపాదించడం జరిగిందని అన్ని రాజకీయ పార్టీల మండల స్థాయి నాయకులతో చర్చించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈపిఐసి డిటి ఎన్. జయశ్రీ సూపర్నెంట్ కె.యు. శ్రీనివాస్, బిజెపి కరిబండి.నాగరాజు, జనసేన మండల ఉపా అధ్యక్షులు తెలగంశెట్టి. రాము, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ను నకాని. రాంబాబు , తదితరులు పాల్గొన్నారు..

## ఇందిరమ్మ కాలని వాసులకు తాగునీటి సమస్య పరిష్కారం చేయాలి

కేవీపీయస్ కో కన్వీనర్ డీసీ వెంకటయ్య



**అన్నమయ్య జిల్లా ప్రజాజ్యోతి జూలై 14** ఇందిరమ్మ కాలని వాసులకు తాగునీటి సమస్య పరిష్కారం చేయాలని కెవిపి యస్ జిల్లా కో కన్వీనర్ డీసీ వెంకటయ్య పేర్కొన్నారు. సోమవారం స్థానిక కలెక్టర్ ఆఫీస్ ఎదుట ఇందిరమ్మ కాలని వాసుల దాహర్తి తీర్చాలని కే వి పి యస్ ఆధ్వర్యంలో కాలని మహిళ లతో కలసి నిరసన చేశారు. అనంతరం విలేకరుల తో మాట్లాడుతూ ఇందిరమ్మ కాలని లో సుమారు 700 కుటుంబాలు 3000 జనాభా ఉన్నారని , ప్రతి రోజు ఇక్కడ నుండి పట్టణంలో ఉపాధి కెళ్ళి జీవనము చేసుకునేవారని, ఇప్పుడు పనులు మానుకుని నీటికోసమే ఎదురు చూపులు చూస్తున్నారని తెలిపారు.గత 20 రోజులుగా మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు జీతాల పెంపు విషయమై సమ్మె కు వెళుతున్న విషయం కమీషనర్ కు తెలిసినా ప్రజనీకానికి తాగునీరు సరఫరా కోసం కనీస ప్రత్యామ్నాయ ఏర్పాట్ల మీద దృష్టి పెట్టక పోవడం ప్రజల పట్ల నిర్లక్ష్యమేనన్నారు .ఇప్పటికైనా ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించి ఇందిరమ్మ కాలనీ వాసులతో పాటు పట్టణ ప్రజల దాహర్తి తీర్చడానికి కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఇందిరమ్మ కాలని మహిళ లు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు వేగేశన ఫౌండేషన్ అండ



**బాపట్ల, జూలై 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల నియోజకవర్గంలోని కర్లపాలెం మండలం సమ్మెట వారి పాలెం గ్రామానికి చెందిన సమ్మెట శ్రీనివాస రెడ్డి ఇంటిలో ఇటీవల షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఇంటికి గణనీయమైన నష్టం వాటిల్లింది. విషయం తెలుసుకున్న బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు వ్యక్తిగతంగా గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ప్రమాదానికి గురైన శ్రీనివాస రెడ్డికి తన వేగేశన ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబానికి సహాయం చేయడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎల్లప్పుడూ ప్రజల పక్కన నిలిచే నాయకత్వం ఇవ్వాలన్నదే తన అభిమతమని ఆయన పేర్కొన్నారు.ఇలాంటి ఘటనల పట్ల అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.


Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com